# మనం విశాఖపట్నం

అనకాపల్లి, అల్లూరి, శ్రీకాకుళం, విజయనగరం, మన్యం

మంగళవారం | 24 | సెప్టెంబర్ | 2024 పేజీలు: 11




# ముదురుతున్న భారీ గణపతి వివాదం

**గంటా పై కూటమి నాయకుల అలక**
**పిఏ ల పెత్తనంతో ప్రజాభిమానానికి దూరం!**
**మంచి ప్రభుత్వం కార్యక్రమానికి చంద్రంపాలెం కూటమి నాయకులు గైర్హాజర్**
**నియోజకవర్గం లో రెండో స్థానం ఇచ్చిన చంద్రంపాలెం పై చిన్నచూపు?**
**ఇకపై యే ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొనమంటున్న తెలుగు తమ్ముళ్లు**







మధురవాడ సెప్టెంబరు 24 మనం న్యూస్
చంద్రంపాలెం భారీ గణనాధుని వివాదం గంటాకు తలనొప్పిగా మారింది. వివరాలు లోకి వెళితే ఇటీవల గణపతి ఉత్సవాల్లో భాగంగా భీమిలి నియోజకవర్గం మొత్తం మీద జీవీఎంసీ ఏడవ వార్డు పరిధి చంద్రంపాలెంలో 33 అడుగుల భారీ గణనాధుని నిలిపారు. ఈ ఉత్సవాలకు సంబంధించి స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చేతుల మీదుగా ఉత్సవ పోస్టర్ను ఆవిష్కరించి, మరోసారి దర్శనం కొరకు చంద్రంపాలెం గ్రామ పెద్దలు ఆహ్వానం పలికారు. అనివార్య కారణాలవల్ల స్థానిక ఎమ్మెల్యే హాజరు కాలేకపోయారు. నియోజకవర్గం మొత్తం మీద వేలాదిమంది ప్రజల సమక్షంలో చంద్రంపాలెం ఊరు మొత్తం ఒకటిగా నిలిచి పెద్ద ఎత్తున గణపతి ఉత్సవాలకి స్థానిక ఎమ్మెల్యే రాకపోవడంతో చంద్రంపాలెం కూటమి ముఖ్య నేతలు అందరూ గంటపై అలక మొదలు పెట్టారు. దీనితో సోమవారం నాడు ఏడో వార్డులో తలపెట్టిన మధురవాడ పీహెచ్సీలో కార్యక్రమానికి, వుడా కాలనీలో నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి చంద్రంపాలెం కూటమి కీలక నేతలు గైహాజరయ్యారు.

ఇకపై ప్రభుత్వ కార్యక్రమాలకు మేము రామని తగేసి చెప్పారు.

ముఖ్య నేతలందరూ చంద్రంపాలెం లోనే స్థానిక ఎమ్మెల్యే మీద కోపంతో కార్యక్రమానికి హాజరుకాని నేతలలో ఎక్కువశాతం చంద్రంపాలెంలోనే కీలక నేతలు ఉన్నారు.7వ వార్డు అధ్యక్షుడు పిల్ల నర్సింగరావు, నగర బీసీ సెల్ కార్యవర్గ సభ్యులు, యూనిట్ ఇన్చార్జ్ పిల్ల రాము, వార్డు యూత్ ప్రెసిడెంట్ కృష్ణ, బీసీ సెల్ ప్రెసిడెంట్ పోతిన బుజ్జి, బూత్ కన్వీనర్ పోతిన వాసు, పోతిన నాయుడు పోతిన లక్ష్మణ,పిల్ల రాంబాబు, పిల్లా కనకారావు, పిల్ల వెంకటరమణ, పిల్ల రమణ, పిల్ల వెంకటరమణ, చంద్రంపాలెం కు చెందిన జనసేన, బిజెపి ముఖ్య నేతలు దాదాపు వందలకొద్దీ కూటమి అభిమానులు ..మిగతా 2లో

## జీవీఎంసీ హార్టికల్చర్ విభాగం పనితీరుపై

# విచారణ చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంద్ర ప్రసాద్ కు తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ విజ్ఞప్తి**
**స్టీల్ ప్లాంట్ పర్మినెంట్ ఉద్యోగులు వారి భార్యల పేరుతో కాంట్రాక్టులు దక్కించుకుంటున్నారని ఆరోపణ**
**బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించకుండానే బిల్లులు సొంతం చేసుకుంటున్నారని వ్యాఖ్య**
**పూర్తి విచారణ చేసి దోషులు ఎవరో తేలే వరకు టెండర్ ప్రక్రియ నిలిపివేయాలి**
**వైయస్ జగన్ హయంలో ఇటువంటి అక్రమాలు ఎన్నో జరిగాయి**
**అక్రమాలు అన్నింటి పై కూటమి ప్రభుత్వం విచారణ జరిపించాలి : బి.వి.రామ్**

విశాఖపట్నం సెప్టెంబర్ 23 మనం న్యూస్: ప్రభుత్వ ఉద్యోగులు ఎటువంటి టెండర్ల ప్రక్రియలో పాల్గొనకూడదని, అయినప్పటికీ వాళ్ల భార్యల పేరుతో .. నామమాత్రంగా పనులు చేస్తూ భారీగా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఇద్దరు స్టీల్ ప్లాంట్ స్టీల్ ప్లాంట్ ఉద్యోగులపై తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ ఆరోపించారు. మరోవైపు వీరికి జీవీఎంసీ హార్టికల్చర్ విభాగం అధికారుల నుంచి సంపూర్ణ సహకారాలు అందుతున్నాయని.. మొత్తం అక్రమాలపై విచారణ ..మిగతా 2లో



## అమెరికా వీసా బయోమెట్రిక్ సెంటర్

# ఏర్పాటు చేయాలి

**కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుకి వినతి**

విశాఖపట్నం సెప్టెంబర్ 23 మనం న్యూస్: ఆప్ సబ్ కి ఆవాజ్ సంస్థ శివ వడ్లమూడి ఆధ్వర్యంలో- మెంబర్ అఫ్ పార్లమెంట్ -సివిల్ ఏవియేషన్ మినిస్టర్ కింజరపు రామ్మోహన్ నాయుడు చేతులు మీదుగా అమెరికా సంబంధించి వీసా బయోమెట్రిక్ సెంటర్ ఆంధ్రప్రదేశ్లో విశాఖపట్నం లో ఏర్పాటు చేసేందుకు వినతి పత్రం అందజేయడ%శీ% జరిగింది. గత ప్రభుత్వంలో కూడా వినతి పత్రం ..మిగతా 2లో



# టిటిడి కోసం తప్పుడు ప్రచారం తప్పు

**పేటలో కొద్దిరోజుల్లో మెగా జాబ్ మేళా ఏర్పాటు**
**తప్పు చేసేవాడు తప్పించుకోడానికి వీల్లేదు**
**రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత**

2





11

# పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్‌నకు అధికారులు తప్పక హాజరు కావాలి

**అర్జీలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి**
**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో 498 విజ్ఞప్తులు**
**జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్**

# ముదురుతున్న భారీ గణపతి వివాదం

మొదటి పేజీ తరువాయి...

సోమవారం జరిగిన కార్యక్రమాలకు దూరమయ్యారు.

### సమాచారం ఇవ్వని కార్పొరేటర్

వార్డులో రెండు చోట్ల పెద్ద ఎత్తున కార్యక్రమాలు జరుగుతుంటే కనీసం వార్డు అధ్యక్షుడికి కూడా పిలుపునివ్వకుండా పక్కవార్డు నుండి అధ్యక్షులను తీసుకొచ్చి కూర్చోబెట్టుకున్న దుస్థితి నెలకొంది. నియంత పాలనలో స్థానిక కార్పొరేటర్. అందర్నీ ఆదరణ చేసుకుని కలిసికట్టుగా ప్రభుత్వ కార్యక్రమాలను జయప్రదం చేయవలసిన వార్డు కార్పొరేటర్ కనీసం వారికి పిలుపులకు కూడా నోచుకోలేదు.

### ప్రజాభిమానానికి దూరమవుతున్న గంటా

గతంలో భీమిలీ నియోజకవర్గంలో మంత్రిగా చేసిన సమయంలోనే ప్రతి ప్రాంతం నుండి అయన అభిమానులను అన్ని వేళల్లో అక్కును చేర్చుకునేవారు. కానీ ప్రస్తుతం ఎమ్మెల్యేగా రాష్ట్రంలోనే రెండో స్థానంలో భారీ మెజారిటీతో గెలిచిన గంటా శ్రీనివాసరావు ప్రస్తుతం పలు వార్డులలో ప్రజాభిమానానికి దూరమవుతున్నారు. ప్రతిరోజు జరిగే కార్యక్రమాల షెడ్యూలు సరైన రీతిలో ఇవ్వకపోవడం వల్ల చాలామంది అతని అభిమానులు తీవ్ర మనస్థాపానికి గురై అతని అభిమానానికి దూరమవుతున్నారు. ఇదే ప్రక్రియ కొనసాగితే గంట ఇమేజ్ మొత్తం కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుంది.

### నియోజకవర్గంలో రెండో స్థానం ఇచ్చిన చంద్రంపాలెం పై ఎందుకు అంత చిన్న చూపు?

రాష్ట్రంలో రెండో స్థానంలో అత్యధిక మెజారిటీతో గెలిచిన గంట శ్రీనివాసరావు గెలుపుకై నియోజకవర్గంలో చంద్రంపాలెం కీలక పాత్ర పోషించింది. నియోజకవర్గం మొత్తం మీద చంద్రంపాలెం లో ఉన్న పోలింగ్ బూతులు అత్యధిక మెజారిటీలో రెండవ స్థానాన్ని ఆయనకు తీసుకొచ్చాయి. దీనిపై గంట హర్షం వ్యక్తం చేస్తూ వారికితగిన సత్కారం కూడా చేశారు. మరి అంతటి అభిమానం కలిగిన చంద్రంపాలెంలో ఉన్న నాయకులు పై ఎందుకు అంత చిన్న చూపు అని ఆయన అభిమానులు తీవ్ర మనస్థాపానికి గురవుతున్నారు. లేక మధ్యలో ఎవరైనా మాపై లేనిపోని మాటలు చెప్పి మమ్మల్ని స్థానిక ఎమ్మెల్యే దగ్గర చెడుగా చూపిస్తున్నారా అని చంద్రంపాలెం కూటమి నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## అమెరికా వీసా బయోమెట్రిక్ సెంటర్
# ఏర్పాటు చేయాలి

మొదటి పేజీ తరువాయి...

ఇవ్వడం జరిగింది. దీనికి అతిథులుగా మూడవ స్పెషల్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ అయిన టీవీ రమణ, అడ్వకేట్ కాత్యాయని , అడ్వకేట్ చిక్కాల జగదీశ్వరి, ఆప్ సబ్ కి ఆవాజ్ సభ్యులు జోగేంద్రనాథ్ సాయి, లావేటి యోగి భాస్కర్,ఆప్ సబ్ కి ఆవాజ్ జనరల్ సెక్రటరీ మరియు ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ యూనియన్ విశాఖపట్నం వైస్ ప్రెసిడెంట్ బావిశెట్టి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.

ఆంధ్రప్రదేశ్ లో అమెరికన్ బయోమెట్రిక్ సెంటర్ /కౌన్సిలేట్ ఏర్పాటు చేస్తే ఉత్తరాంధ్ర ప్రజలకు కోస్టల్ ఆంధ్ర ప్రజలకు, ఉభయగోదావరి జిల్లా ప్రజలకు కృష్ణా జిల్లా ప్రజలకు పక్క రాష్ట్ర ప్రజలకు ఉపయోగదాయకంగా ఉంటుందని చెప్పడం జరిగింది. ఆంధ్ర కి ఉపాధి అవకాశాలు మరియు ఆదాయ మార్గాలు ఏర్పడి ఆంధ్రప్రదేశ్ కు చక్కటి అవకాశం ఉంది. ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ విడిపోయిన దగ్గర్నుంచి తెలంగాణలో ఉండిపోవడం జరిగింది. ఆంధ్రప్రదేశ్లో 60 శాతం ఉన్న ప్రజలు అమెరికా వలస వెళ్ళు తున్నారు. ముఖ్యంగా దిగ్గజ ఐటీ సంస్థలు, ప్రాచీన ఆంధ్ర యూనివర్సిటీ, గీతం డీమ్డ్ యూనివర్సిటీ, విజ్ఞాన్ డీమ్డ్ యూనివర్సిటీ, ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్, ఐ ఐ మ్ వంటి దిగ్గజ సంస్థలు వలన ఆంధ్రప్రదేశ్ మంచి సువర్ణ అవకాశం మేలు జరుగుతుంది అన్నారు.



## జీవీఎంసీ హార్టికల్చర్ విభాగం పనితీరుపై
# విచారణ చేపట్టాలి

మొదటి పేజీ తరువాయి...

చేపట్టాలని సోమవారం.. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్ హరేంద్ర ప్రసాద్ కు ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. విశాఖ స్టీల్ ప్లాంట్ లో పర్మనెంట్ ఉద్యోగులుగా పనిచేస్తున్న వెంకటేశ్వరరావు అనే వ్యక్తి లక్ష్మీ గాయత్రి ఎంటర్ప్రైజెస్ పేరిట ఆయన భార్య ధనలక్ష్మి పేరుతోనూ , నాయుడు అనే వ్యక్తి ఆయన భార్య లీలారాణి పేరుతోనూ విశాఖ నగరంలో పచ్చదనాన్ని పరిరక్షిస్తామనే పేరుతో కోట్లాది రూపాయల మేర జీవీఎంసీ నుంచి పొందుతున్నారని తీవ్ర ఆరోపణ చేశారు. నగర బ్యూటిఫికేషన్ సంబంధించి 60 ప్యాకేజీలకు గాని లక్ష్మీ గాయత్రి ఎంటర్ప్రైజెస్ 19 ప్యాకేజీలు, లీలారాణి పేరిట 21 ప్యాకేజీలను జీవీఎంసీ అధికారులతో కుమ్మక్కై లబ్ది పొందుతున్నారని ఆరోపించారు. మరోవైపు జీవీఎంసీ హార్టికల్చర్ విభాగంలో సాధారణ అధికారిగా చేరిన దామోదర రావు అదే విభాగంలో అసిస్టెంట్ డైరెక్టర్ గాను, డిప్యూటీ డైరెక్టర్ గాను పదోన్నతులు పొంది 30 సంవత్సరాలకు పైగా జీవీఎంసీ లోనే పోతుకుపోయారని ఆరోపించారు. ఒక అధికారి ఒకే చోట ఎక్కువ కాలం పని చేయడం వల్ల సాధారణంగానే కాంట్రాక్టర్లు సంబంధిత అధికారులతో 'సాన్నిహిత్యం' మరింతగా పెంచుకొని తమ పనులను చక్కబెట్టుకునే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఇదే తరహాలో అనేకమంది కాంట్రాక్టర్లు ఉన్నప్పటికీ కేవలం స్టీల్ ప్లాంట్ లో శాశ్వత ఉద్యోగులుగా చేస్తున్న ఆ ఇద్దరు వ్యక్తులకు సంబంధించిన సంస్థలకే కాంట్రాక్టులు దక్కడం.. అది కూడా అత్యధిక ప్యాకేజీలు దక్కడం అనుమానాలకు తావిస్తోందని ప్రస్తావించారు. ఈ నేపథ్యంలో జీవీఎంసీ ఉద్యానవన విభాగంలో అక్రమాల ఆరోపణల పై పూర్తి స్థాయిలో విచారణ చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్ హరేంద్ర ప్రసాద్ కు విజ్ఞప్తి చేశామన్నారు. అప్పటివరకు తాజాగా నిర్వహించాల్సి ఉన్న టెండర్ల ప్రక్రియ నిలిపివేయాలని కోరామన్నారు

అంతర్జాతీయ స్థాయిలో ఎదుగుతున్న విశాఖపట్నంలో జాతీయ రహదారి వెంబడి ఉన్న గ్రీన్ బెల్ట్, జాతీయ రహదారి మధ్యలో ఉన్న ప్రదేశాలు ( సెంటర్ మీడియన్లు ), బీచ్ రోడ్, ఇతర జంక్షన్ ల వద్ద గ్రీనరీ ని .. కాంట్రాక్టు విధానం ద్వారా పెంచి పరిరక్షించాల్సిన బాధ్యత జీవీఎంసీ పై ఉందన్నారు. అయితే ఇక్కడే అక్రమాలకు ఆస్కారం ఏర్పడిందని కేవలం ఇద్దరికి మాత్రమే మెజారిటీ శాతం ప్యాకేజీలు సొంతం అవుతున్నాయన్నారు. అయినప్పటికీ కూడా పనులు అంతంత మాత్రమే కొనసాగుతున్నాయని.. బిల్లులు మాత్రం పూర్తిస్థాయిలో మంజూరు చేయించుకుంటున్నారని వ్యాఖ్యానించారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాం నుంచి కొనసాగాయని .. వీటన్నిటి పైన కూటమి ప్రభుత్వం దృష్టి సారించి బాధ్యుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బి.వి.రామ్ డిమాండ్ చేశారు.

జిల్లా కలెక్టర్ ను కలిసిన వారిలో డాక్టర్ పప్పూర్ నికుంజ్, బి.వెంకటేశ్వరరావు, వి.వంశి తదితరులు పాల్గొన్నారు.

# టిటిడి కోసం తప్పుడు ప్రచారం తప్పు

### టిటిడి కోసం తప్పుగా ప్రచారం తప్పు
### పేటలో కొద్దిరోజుల్లో మెగా జాబ్ మేళా ఏర్పాటు...
### తప్పు చేసేవాడు తప్పించుకోడానికి వీల్లేదు- రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత



నక్కపల్లి సెప్టెంబర్ 23 మనం న్యూస్:- అతి పవిత్రంగా ప్రపంచవ్యాప్తంగా కొలిచే తిరుమల తిరుపతి దేవస్థానం వెంకటేశ్వర స్వామి విషయంలో తప్పుడుగా మాట్లాడే వారు ఎవరికైనా పుట్టగతులు ఉండవని లడ్డు విషయంలో కూడా కల్తీ చేశారంటే ఒక్కసారి ప్రతి ఒక్కరు ఆలోచించాలని తిరుపతి ప్రసాదానికి ఎంతో ప్రాధాన్యత ఉందని దీన్ని కూడా రాజకీయం చేస్తున్నారని రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రంలో వంద రోజులు పరిపాలన ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఉద్దేశంతో ఇది మంచి ప్రభుత్వం మనందరి ప్రభుత్వం అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని, అందులో భాగంగా మీ ముందుకు వచ్చానని వంగలపూడి అనిత అన్నారు. ఎస్. రాయవరం మండలం ధర్మవరంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి సోమవారం అనితమ్మ శ్రీకారం చుట్టారు. ముందుగా పొలం పిలుస్తుంది గోడ పత్రికను వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విడుదల చేశారు. అనంతరం ప్రజలనుదేశించి మాట్లాడుతూ పాయకరావుపేట నియోజకవర్గంలో చరిత్రలో ఊహించిన విధంగా చంద్రబాబు పై నమ్మకంతో నన్ను ఆశీర్వదించి అత్యధిక మెజారిటీ ఇచ్చారంటే ఆ మెజారిటీ ఒక బాధ్యతగా భావించి ఈ పేట నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిపించేందుకు అహర్నిశలు కష్టపడతానని అన్నారు. ఆ మెజారిటీ మరింత బాధ్యతను పెంచిందని ప్రజలందరూ ఆశయాలు కనుగొనగా రాజకీయాలకు అతీతంగా పనిచేస్తానని చెప్పారు. ఊహించిన విధంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వంద రోజుల్లో పూర్తి చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని అన్నారు. గతంలో ముఖ్యమంత్రిగా పని చేసిన వ్యక్తి తను చేసిన తప్పుడు కార్యకర్తలు విషయంలో కేసులు కోసం తిరిగితప్పటికి ఢిల్లీ అంత సరిపోయిందని విమర్శించారు పర్దాలు చాటిన ముఖ్యమంత్రి పర్యటన ఉండేదని కానీ నారా చంద్రబాబు నాయుడు ప్రజల్లోకి ఒక సామాన్య వ్యక్తుల ప్రజల్లోకి వెళుతున్న వ్యక్తిని అన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్రమంతా ఒక్కరోజే అన్ని పంచాయతీల్లో గ్రామ సభలు జరిపి అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారంటే ఎంత విజయంతో పని చేస్తున్నారో ప్రజలు గమనించాలని అన్నారు. మంత్రులు పేజీలకు కూడా వెళ్ళని గత ప్రభుత్వాన్ని చూశారు. నిత్యం పేజీలో ఉంటూ ప్రజల కోసం ఆలోచించే ప్రభుత్వాన్ని చూస్తున్నారని అన్నారు. పాయకరావుపేట నియోజకవర్గంలో కొద్దిరోజుల్లోనే నిరుద్యోగ సమస్య తీరబోతుందని మెగా జాబ్ మేళా ఏర్పాటు చేస్తున్నామని అనిత అన్నారు. పాయకరావుపేట నియోజకవర్గంలో గంజాయి, సారా, మద్యం, ఇసుక విషయంలో ఏ ఒక్కరు తప్పు చేసిన ఎటువంటి వారు తప్పు చేసిన నాయకులు ఫోన్ చేసిన పోలీసులు స్పందించొద్దు అని ఘాటుగా చెప్పారు చిన్నపిల్లలు గంజాయి మత్తుకు బానిసలు అవుతున్నారని, తల్లిదండ్రులు గమనించాలని సూచించారు. గంజాయి రవాణా అధికంగా పెరిగిపోయిందని దానిని పూర్తిస్థాయిలో అడ్డుకట్టు వేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని ఏ ఒక్కరు తప్పించుకోవడానికి అవకాశం లేకుండా రానున్న కాలంలో డ్రైవ్ నిర్వహిస్తున్నామని అన్నారు. పాయకరావుపేట నియోజకవర్గంలో ఎటువంటి సమస్యనైనా పరిష్కరించేందుకు ఆ సమస్య తెలుసుకునేందుకు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలు సంచరించే ప్రదేశాల్లో ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు చేస్తున్నామని ఆ ఫిర్యాదు బాక్సులు వచ్చిన సమస్యలు ఆయా శాఖల వారీగా తెలియజేసి పరిష్కారాన్ని కృషి చేస్తామని హామీ ఇచ్చారు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ గాని ఉద్యోగులకు సకాలంలో జీతాలు రావడం గానీ మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో గాని ఇలా అనేకమైన ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశలో ఈ వంద రోజుల్లో పని చేయడం జరిగిందని ఆమె అన్నారు. ఈ ప్రభుత్వం ఆశీర్వదించండి రానున్న కాలంలో భారతదేశంలోనే ఊహించిన విధంగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందే విధంగా ప్రణాళిక సిద్ధమవుతున్నాయని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుబ్బలక్ష్మి ఎండిఓ సత్యనారాయణ, ఎమ్మార్వో విజయకుమార్, జనసేన నాయకులు తోట నగేష్, గెడ్డం బుజ్జి ,నాయకులు మండల పార్టీ అధ్యక్షులు అమలుకంటి అబద్ధం, రాష్ట్ర కార్యనిర్వాణ నాయకులు గుర్రం రామకృష్ణ ,టిడిపి మాజీ అధ్యక్షులు వెంకటరాజు, నవీన్ రాజు ,అల్లు నరసింహమూర్తి, వ మ్మవరం బుజ్జి, మాజీ ఎంపీపీ కందులు వెంకటేశ్వరరావు, పి నపోతుల గణేష్, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవ సమాజంపై దాడులకు పాల్పడితే సహించేది లేదు

## క్రైస్తవ సంఘాల నాయకుల హెచ్చరిక జిల్లా కలెక్టర్, ఎస్పీలకు వినతి పత్రాలు అందజేత



అనకాపల్లి, సెప్టెంబర్ 23 (మనం ప్రతినిధి): క్రైస్తవ సమాజంపై దాడులకు పాల్పడితే చూస్తూ సహించేది లేదని క్రైస్తవ సంఘాల నాయకులు హెచ్చరిక చేశారు. అనకాపల్లి జిల్లా ఎలమంచిలి లో ఇటీవల క్రైస్తవుల పై జరిగిన దాడులకు నిరసనగా సోమవారం జిల్లా వ్యాప్తంగా ఉన్న క్రైస్తవ సంఘాల నాయకులు ,పాస్టర్లు, విశ్వాసులతో కలిసి సోమవారం చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్, ఎస్పీ లకు వినతి పత్రాలను సమర్పించి కలెక్టరేట్ ముందు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. క్రైస్తవులపై దాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని నినాదాలు చేస్తూ కలెక్టరేట్ ప్రాంతాన్ని హోరెత్తించారు. క్రైస్తవులకు రక్షణ కనిపిస్తామని జిల్లా కలెక్టర్ ,ఎస్పీ లు ప్రత్యక్షంగా వచ్చి హామీ ఇవ్వాలని పట్టుపట్టారు. ఒక దశలో నిరసన కారులను నిలువరించడం పోలీసులకు కష్టతరంగా మారింది. చివరికి నాయకులకు నచ్చజెప్పి ముఖ్య నాయకులతో కలెక్టర్, ఎస్పీ లతో మాట్లాడించడంతో అంతా శాంతించారు. ఈ సందర్భంగా క్రైస్తవ ప్రగతి పరిరక్షణ సమాఖ్య ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు వీకే జేమ్స్, యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ చైర్మన్ కే బి కే పీటర్ లు మాట్లాడుతూ ప్రపంచానికి శాంతిని పంచే క్రైస్తవ సమాజంపై మతోన్మాదులు దాడులకు పాల్పడడం అన్యాయమన్నారు. ప్రభుత్వం చూసి చూడనట్టుగా వ్యవహరించడం ,పోలీసులు ఒక వర్గానికే కొమ్ము కాయడం దారుణమన్నారు .రాజ్యాంగాన్ని కాలరాస్తూ క్రైస్తవులకు కల్పించిన హక్కులను మతోన్మాదులు హరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ఎవరికి నచ్చిన మతాన్ని వారు స్వీకరించి దైవాలను కొలిచే హక్కు ఉందన్నారు. శాంతియుతంగా ముందుకు సాగుతున్న క్రైస్తవులపై కొంతమంది అల్లరి మూకలు దాడులకు తెగబడుతున్నారని ఆరోపించారు . మతసామరస్యపు హక్కును హరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఎలమంచిలి లో జరిగిన ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేదంటే భవిష్యత్తులో క్రైస్తవ సమాజం అంత ఏకమై ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలు సాగించడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ సంఘాల నాయకులు పంద్రాన తిమోతి,బి యోహాను, క్రాంతి పాల్, కిరణ్ కుమార్, కెపిడిఆర్ ప్రసాద్ ,జాన్సన్ ,బెనర్జీ ,ప్రమోద్ కుమార్ ,ఎం సాల్మన్ రాజు, సిహెచ్ రాజు, ఎం సుధీర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





## చిరంజీవికి విశిష్ట గౌరవం మన తెలుగువారి గుర్తింపు పెంచింది

### పత్రిక ప్రకటన ద్వారా మెగాస్టార్ చిరంజీవి కి అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ అభినందనలు

అనకాపల్లి, సెప్టెంబర్ 23 (మనం బ్యూరో): నాలుగు దశాబ్దాలకు పైగా సినీ ప్రస్థానంలో కోట్లాది అభిమానులను సొంతం చేసుకున్నా అగ్ర కథానాయకుడు మెగాస్టార్ చిరంజీవి సినీ పరిశ్రమకు చేసిన సేవలకు గానూ ఇటీవల పద్మవిభూషణ్ అవార్డును సొంతం చేసుకున్న ఆయన తాజాగా మరో విశిష్ట గౌరవాన్ని గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డ్స్ చోటు దక్కించుకోవడం మన తెలుగువారు గర్వించదగ్గ అంశం అంటూ 156 చిత్రాలు, 537 పాటలు, 24 వేల స్టెప్పులతో మనల్నందరిని అలరించినందుకు గాను ఆయనకు ఈ ప్రత్యేక రికార్డు దక్కిన నేపథ్యంలో అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీ.ఎం రమేష్ అభినందనలు తెలియజేసారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ చిరంజీవి కి గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో చోటు దక్కడం మన తెలుగు వారు గర్వించదగ్గ విషయం అని ఈ గుర్తింపు చిరంజీవి తో పాటు మన తెలుగువారి గర్వాన్ని కూడా పెంచింది అని కొనియాడారు. ఈ శు భ సందర్భంలో మా ఆత్మీయ సోదరులు మెగాస్టార్ చిరంజీవి కి నా ప్రత్యేక శుభాభినందనలు అని తెలుపుతూ చిరంజీవి తో తమకున్న అనుబంధాన్ని పంచుకున్నారు. భవిష్యత్ లో మరిన్ని ఉన్నతమైన అవార్డులు పొందాలి అని ఆకాంక్షించారు. కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దివ్యఆశీస్సులు ఉండాలి అని చిరంజీవిలా ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.



## అంతర్జాతీయ సంజ్ఞాభాష దినోత్సవం

నక్కపల్లి సెప్టెంబర్ 23 మనం న్యూస్:-సోమవారం ప్రార్థనా సమయంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గౌడిచెర్ల విద్యార్థులకు ప్రపంచ సంజ్ఞా భాష దినోత్సవం కోసం ప్రత్యేక ఉపాధ్యాయురాలు షేక్ యాస్మిన్ వివరించారు.ప్రపంచంలో చాలా భాషలు మనుగడలో ఉన్నాయి.వీటిలో కొన్నింటికి లిపి కూడా లేదు. ఎటువంటి అవయవ లోపం లేనివారు వివిధ భాషలలో తమ భావాలను వ్యక్తం చేస్తారు.మరి బధిరుల పరిస్థితేంటి... వారు మాట్లాడలేరు, వినలేరు. అందువల్ల వారికి సమాచారం అందించేందుకు పుట్టినదే సంకేత భాష (సంజ్ఞ భాష ). ప్రపంచవ్యాప్తంగా చాలా సంకేత భాషలున్నాయి. వాటిని ప్రాధాన్యాన్ని గుర్తిస్తూ... వాటిపై ప్రజల్లో అవగాహన కలిగించేందుకు ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 23ను అంతర్జాతీయ సంకేత భాషా దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం.దివ్యాంగులు (చెవిటివారు,మూగవారు) కూడా అన్ని విషయాలూ తెలుసుకోవాలి,అది వారి హక్కు అని ఆమె చెప్పారు,

పాఠశాలలో చదువుతున్న బదిరీ విద్యార్థులు పాఠశాలలో సమిళిత విద్యా బోధన ద్వారా బదిరీలు కూడా సాధారణ విద్యార్థులు లాగే విద్యను ముఖ కదలికలు అవయవ కదలికల ద్వారా వారు దేనికైనా సమాధానం చెప్పగలరని వారు చదవగలరని రాయగలరని విద్యలో సాధారణ విద్యార్థులు లాగే రాణించగలరని ప్రత్యేక విద్య ఉపాధ్యాయురాలు షేక్ యాస్మిన్ చెప్పగా తోటి విద్యార్థులు చక్కగా అర్థం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు అందరూ పాల్గొన్నారు.

## 15 శాతం ఆర్థిక అభివృద్ధి సాధించడానికి మండల స్థాయిలో ప్రణాళికలు సిద్ధం చేయండి

### రెవిన్యూ డివిజనల్ డిప్యూటీ గణాంకాల అధికారి ఎం. శశికళ రాబోయే ఐదేళ్లలో విజన్ ప్లాన్ పై సమీక్ష





అనకాపల్లి, సెప్టెంబర్ 23 (మనం ప్రతినిధి): ఐదేళ్ళ కాలానికి ఆర్థిక అభివృద్ధి లో 15 శాతం వృద్ధిరేటు సాధించడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని మండల అధికారులకు రెవిన్యూ డివిజనల్ డిప్యూటీ గణాంకాల అధికారి ఎం. శశికళ ఆదేశాలు జారీ చేశారు. సోమవారం స్థానిక ఎంపీడీఓ సమావేశం మందిరం లో మండల స్థాయి అధికారులతో రాబోయే ఐదేళ్లలో విజన్ ప్లాన్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న రెవిన్యూ డివిజనల్ డిప్యూటీ గణాంకాల అధికారి ఎం. శశికళ మాట్లాడుతూ 2047 నాటికి భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లు అవుతున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వికసిత్ భారత్ కార్యక్రమం లో భాగంగా స్వర్ణంధ్రా 2047 ప్రగతి కోసం 15 రకాల రంగాలు ఉన్నట్లు తెలిపారు. స్వర్ణాంధ్ర - 2047 లక్ష్యంతో కూడిన ప్రణాళికలు అధికారులు రూపొందించాలని అందులో ముఖ్యంగా విద్య, ఆరోగ్యం, వ్యవసాయం, ఉద్యాన, పంటలు, వెటర్నరీ, పాడి పరిశ్రమ, మత్స్య, శ్రీ శిశు సంక్షేమం, పరిశ్రమ, టూరిజం, సంక్షేమ హాస్టల్స్, త్రాగునీరు లో తదితర రంగాల్లో మండల అధికారులు సమన్వయం తో 2023-24 నుండి 2028-29 ఐదేళ్ళ కాలానికి ఆర్థిక అభివృద్ధి లో 15 శాతం వృద్ధిరేటు సాధించడానికి ప్రణాళికలు తయారు చేసి ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చారు. స్థానికంగా ఉన్న వనరులను ఏవిధంగా ఉపయోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి సాదించగలమో ఆయా శాఖల అధికారుల ప్రణాళికలు సిద్దం చెలయాలని తెలిపారు. ఆర్ధిక, అభివృద్ధి రంగాలపై ఐదు సంవత్సరాలు యాక్షన్ ప్లాన్ అమలు పై చర్చ జరుగుతుంది అని తెలిపారు. ఒక పుస్తక రూపంలో తయారు చేసి 2024 - 2029 ఐదేళ్ళ కాలానికి 15 శాతం వృద్ధిరేటు సాధించడానికి ప్రణాళికలు సిద్ధం చేయమని ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 30 వ తేదీ లోగా మండల స్థాయిలో ప్రణాళికలు రూపొందించి నివేదిక పంపాలని ఆదేశించారు. ఇదే క్రమంలో స్వర్ణాంధ్ర కొరకు రానున్న ఐదేళ్లకు వార్షిక ప్రణాళిక రూపొందించాలన్నారు.

ప్రతి ఏటా లక్ష్యం ఏంటో వార్షిక ప్రణాళికలో పొందుపరుస్తూ డాక్యుమెంటరీ సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ కె.వి నరసింహారావు, అనకాపల్లి జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు, పట్టణ, మండల స్థాయి పిహెసి సిబ్బంది, పశు సమర్ధక శాఖ అసిస్టెంట్ వెటర్నరీ డైరెక్టర్, సహాయ గణాంకాల పర్యవేక్షణ ఇన్చార్ అధికారి కె. శ్రీలక్ష్మీ, ఈఓపిఆర్డి కె. ధర్మారావు, పిఆర్ ఎఈ కుమార్ రాజ్, ఇరిగేషన్ ఎఈ హనుమంత రావు, ఎంఈఓ కోటేశ్వరరావు, వ్యవసాయశాఖ ఎఓ రంగనాథ్, హార్టికల్చర్ ఎఓ లావణ్య, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఎసిడిపిఓ శశికళ, సూపర్వైజర్లు, ఆర్డబ్ల్యూఎస్ సిబ్బంది, తదితర అన్ని శాఖ అధికారులు పాల్గొన్నారు.

## అన్న సమారాధన కార్యక్రమానికి ఎంవిఆర్ చేతుల మీదుగా బియ్యం బస్తాలు వితరణ

అనకాపల్లి, సెప్టెంబర్ 23 (మనం ప్రతినిధి): ఎం.వి.ఆర్ చారిటీబుల్ ట్రస్ట్ ఆఫీసు లో చోడవరం మండలం ముద్దుర్తి గ్రామంలో శ్రీ సిద్ధి వినాయక అన్న సమారాధన కార్యక్రమానికి అనకాపల్లి జిల్లా ఎం.వి.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత ప్రముఖ పారిశ్రామికవేత్త వ్యాపారవేత్త ఎంవిఆర్ సూపర్ మెడోస్ అధినేత ముత్యాల వెంకటేశ్వరరావు (ఎంవిఆర్) ను ఆహ్వానించడం జరిగింది. ముత్యాల వెంకటేశ్వరరావు ఎంవిఆర్ అన్న సమారాధన కార్యక్రమానికి, సరిపడ రైస్ మొత్తం విరాళం ఇవ్వడం జరిగింది. ఎంవిఆర్ ఆ సిద్ధి వినాయక ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కుటుంబ సభ్యులందరికీ ఆయురారోగ్యాలు ప్రసాదించి ఇలాంటి ఎన్నో మరెన్నో సహాయ సహకారములు జిల్లా ప్రజలందరికీ అందించాలని కోరుకుంటూ ఎం.వి.ఆర్ ను కలిసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎం.వి.ఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## వినాయక నవరాత్రుల మహోత్సవాల్లో పాల్గొన్న వైసీపీ ఇంచార్జ్ మలసాల భరత్



అనకాపల్లి, సెప్టెంబర్ 23 (మనం ప్రతినిధి): అనకాపల్లి పట్టణం లోని స్థానిక కోట్నీవీధి, కశింకోట మండలం జమ్మాదులపాలెంలో శ్రీ వరసిద్ధ వినాయక నవరాత్రుల మహోత్సవ సందర్భంగా సోమవారం భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైయస్సార్సీపి పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ మలసాల భరత్ కుమార్, స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి అన్న సమారాధన కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం భరత్ కుమార్ ని కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పట్టణ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు, కశింకోట మండల పార్టీ అధ్యక్షుడు మలసాల కిషోర్, 84 వ వార్డు ఇంచార్జ్ కోరుకొండ రాఘవ, జిల్లా కార్యదర్శి జాజుల రమేష్, 80 వ వార్డు ఇంచార్జ్ కే.ఎం నాయుడు, కలగా గున్నయ్య నాయుడు, బోనీ అభిరామ్ బోని అభిరామ్, లక్కిరపు కామరాజు, యల్ల ఆనంద్,బోనుల సాయిరాం, గండేపల్లి నూకేశ్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏపీఐఐసీ భూ నిర్వాసితుల గ్రీవెన్స్ కు స్పందన



నక్కపల్లి: సెప్టెంబర్ 23 మనం న్యూస్:- కోస్టల్ కారిడార్ నిర్మాణ విషయంలో ఏపీఐఐసి చేసిన భూసేకరణలో భాగంగా సోమవారం మండల రెవెన్యూ కార్యాలయంలో ఆర్డీవో జయరాం నిర్వహించిన గ్రీవెన్స్ కు పెద్ద ఎత్తున స్పందన లభించింది, ఈ సందర్భంగా నిర్వాసితులు నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. గతంలో నిర్వహించిన గ్రీవెన్స్ కు అందించిన నిర్వాసితులు తిరిగి మళ్ళీ ఇవ్వాల్సిన అవసరం లేదని ఆర్డిఓ జయరాం తెలియజేశారు. ఈ మేరకు ఐదు గ్రామాల నుంచి వచ్చిన నిర్వాసితులు కొంతమందికి పరిహారం అందలేదని అదే కాకుండా వారికి సంబంధించిన ఆర్అర్ ప్యాకేజీ తదితర విషయాలపై ఆర్డీవో జయరాంకు వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ అంబేద్కర్ ఆర్ ఐ కన్నబాబు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## జనవాణికి అధిక సంఖ్యలో వినతులు




నక్కపల్లి: సెప్టెంబర్ 23 మనం న్యూస్:-ప్రజా సమస్యల పరిష్కారం దిశగా రాష్ట్ర అధ్యక్షులు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న జనవాణి కార్యక్రమం 12వ రోజు కి చేరింది,నక్కపల్లి జనసేన పార్టీ కార్యాలయం, పాయకరావుపేట నియోజకవర్గం. జనవాణి కార్యక్రమంలో పాల్గొన్న జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్ మాట్లాడుతూ వచ్చిన ప్రతి అర్జీని పరిశీలించి పరిష్కరిస్తున్న జనవాణి కమిటీ సభ్యులు రాష్ట్ర పార్టీ కార్యాలయం పంపించడం జరుగుతుందని తెలిపారు.అర్జీలు అందుకున్న వారిలో అనకాపల్లి జిల్లా కార్యదర్శి ఆకేటి గోవిందరావు, సంయుక్త కార్యదర్శి కురందాసు అప్పలరాజు, జిల్లా కార్యక్రమ సమన్వయ కమిటీ సభ్యులు పిక్కి స్వామి, ఉప్పాక పంచాయతీ జనసేన అధ్యక్షుడు పాము గణేష్, యలమంచిలి చంద్రరావు, జోగారావు, దవరసింగ్ రాజా, యరిపల్లి చిన్న, సుంకర సాయి, నాగరాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

# శారదానగర్‌లో హై వాల్టేజ్‌కి...
# విద్యుత్ పరికరాలు డెమేజ్

**రావలసిన వాల్టేజ్ 230..**
**వస్తున్నది 260..**
**ఎప్పటికప్పుడు పేలిపోతున్న బల్బులు, ఫ్యాన్ లు**
**కాలిపోతున్న వాషింగ్ మిషన్ లు, ఫ్రీజ్ లు, టీవీ లు**
**గోగ్గోలు పెడుతున్న కొత్తూరు పంచాయితీ వాసులు**
**లబో డిబో మంటున్న విద్యుత్ వినియోగదారులు**
**పట్టించుకోని విద్యుత్ అధికారులు, సిబ్బంది**





అనకాపల్లి, సెప్టెంబర్ 23 (మనం ప్రతినిధి): మండలంలోని కొత్తూరు పంచాయితీ లో హై వాల్టేజ్ ప్రభావం తో గృహాల్లో విద్యుత్ పరికరాలు డెమేజ్ అవుతున్నాయి. ఎప్పటికప్పుడు హై వాల్టేజ్ దాటికి బల్బులు, ఫ్యాన్ లు కాలిపోయి పేలిపోతున్నాయి. ముఖ్యంగా చాలా కాలంగా శారదానగర్ లో 12,13,14 వీధులు తో పాటు దాదాపు 17వ వీధి వరకు ఈ పరిస్థితులు మరింత దారుణం గా కనబడుతున్నాయి. వాస్తవంగా గృహాలకు రావలసిన వాల్టేజ్ 230 కానీ ఎందుకు 260 వాల్టేజ్ వస్తున్నది జగమేరగని సత్యం. దీనితో ఈ హై వాల్టేజ్ తో ఎంతో ఖరీదు పెట్టి కొనుకున్న విద్యుత్ గృహ ఉపకరణాలు అయిన వాషింగ్ మిషన్ లు, ఫ్రీజ్ లు, టీవీ లు వాల్టేజ్ హెచ్చు, తగ్గులు వచ్చినప్పుడు విద్యుత్ పరికరాలు హఠత్తుగా కాలిపోతున్న దీనితో కొత్తూరు పంచాయితీ వాసులు గోగ్గోలు పెడుతతూ విద్యుత్ వినియోగదారులు లబో డిబో మంటున్నారు. విద్యుత్ అధికారులు విద్యుత్ సరఫరా ఎక్కడ ఎంత వాల్టేజ్ వస్తుంది పర్యవేక్షణ లేకపోవడం తో శారదానగర్ ప్రజలు అనేక ఇబ్బందులు పాలవుతున్నారు. శారదానగర్ 12,13,14 వీధుల్లో ఎక్కువగా హై వాల్టేజ్ రావడం తో లైన్ మాన్ లకు వినియోగదారులు పలు మార్లు విన్నవించుకున్న సమస్య పై స్పందించక పోవడం శోచనీయం. ఇప్పటికైనా సంబంధిత సబ్ స్టేషన్ ఎ. ఈ., లైన్ మాన్ లు స్పందించి చాలా కాలంగా వేదిస్తున్న హై వాల్టేజ్ విద్యుత్ సమస్యను తక్షణమే పరిష్కరించాలని స్థానిక కొత్తూరు శారదానగర్ వాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ప్రభుత్వ ప్రాధాన్యాలు అనుగుణంగా పనిచేయండి



అనకాపల్లి సెప్టెంబర్ 23 మనం బ్యూరో:- డివిజన్ వ్యాప్తంగా పనిచేస్తున్న సహాయ సంచాలకులు, పశు వైద్యాధికారులు, పారా సిబ్బంది, పశుసంవర్ధక సహాయకులు మరియు గోపాల మిత్రులతో డివిజన్ స్థాయి సమీక్ష సమావేశం తేదీ 23 సెప్టెంబర్ 2024న అనకాపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించారు.కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత కార్యక్రమం అయిన జాతీయ పశు వ్యాధి నివారణ కార్యక్రమం లో భాగంగా గాలికుంటు వ్యాధి,చిన్నపారుడు రోగం,బ్రూసేల్లా వ్యాధి మరియు ముద్ద చర్మ వ్యాధి మొదలైన వ్యాధులకు నివారణ టీకా లు వేసే కార్యక్రమం పకడ్బందీగా అమలు చేయాలని, ప్రస్తుత ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలు గుర్తించి తదనుగుణంగా సిబ్బంది అందరూ పాడి రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డులు, బ్యాంకుల ద్వారా ఎన్ఎల్ఎం, పిఎంఈజీపి వంటి రుణాలు అందించే కార్యక్రమాలు పాడి రైతులకు పాడి పరిశ్రమ ఔత్సాహితుల చెంత కు ఈ సేవలను అందించవలసింది గా నూతనంగా జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ బి రామ్ మోహన్ రావు గారు ఆదేశించారు. అనంతరం జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ కార్యనిర్వహణ అధికారి డాక్టర్ బి ప్రసాద్ రావు గారు మాట్లాడుతూ లింగ నిర్ధారిత వీర్యం మరియు జాతీయ కృత్రిమ గర్భధారణ పథకం క్షేత్రస్థాయిలో అమలుపరిచి పాడి రైతులకు మేలైన సేవలు అందించాలని కోరారు. డివిజనల్ ఉపసంచాలకులు డాక్టర్ సి హెచ్ నరసింహాలు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏడీలు డాక్టర్ చిట్టినాయుడు, డాక్టర్ పుష్ప ,డాక్టర్ రాంబాబు, డాక్టర్ నరేష్ మరియు పశువైద్యాధికారులు పారా సిబ్బంది గోపాలమిత్రులు పాల్గొన్నారు.

# వయో వృద్ధుల సంక్షేమానికి కృషి

**జిల్లా జాయింట్ కలెక్టర్ ఎమ్.జాహ్నవి**



అనకాపల్లి, సెప్టెంబర్ 23 మనం బ్యూరో:జిల్లాలో వయో వృద్ధుల సంక్షేమానికి కృషి చేయడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ ఎమ్.జాహ్నవి అన్నారు. సోమవారం సాయంత్రం జిల్లా జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో వయో వృద్ధులు మరియు తల్లిదండ్రుల సంక్షేమం మరియు మెయింటెనెన్స్ కమిటీ సమావేశం విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్ కమిటీ మెంబర్లు వారి యొక్క అభిప్రాయాలను జిల్లా జాయింట్ కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్లకు ఆర్టీసీలో రాయితీలు, హాస్పిటల్స్ లో ప్రత్యేక రాయితీలు, ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు, బ్యాంకులలో వారికి లభించే సౌకర్యాలు, ఇతర సంక్షేమాలపై కమిటీలో చర్చించారు.ఈ కమిటీ సమావేశంలో పోలీసు, వైద్య ఆరోగ్యశాఖ, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్, అనకాపల్లి మున్సిపల్ జోనల్ కమిషనర్, లీడ్ బ్యాంకు మేనేజర్, డిస్ట్రిక్ట్ రూరల్ డెవలప్మెంట్ అధికారులతో పాటు సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మెంబర్లు కె.వి గొరేపతి, కాండ్రేగుల అప్పారావు, ఎస్.విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కమలబంధ, సాగిరివలస రవాణా కష్టాలు తీరేదెప్పుడు

**నిధులు మంజూరైన రోడ్డు నిర్మాణంలో నిర్లక్ష్యం. రవాణాకు ఇబ్బందులు పడుతున్న గిరిజనులు. పట్టించుకోని అధికారులు.**



దుంబ్రిగుడ/ అరకులోయ సెప్టెంబర్ 23 మనం న్యూస్:- "దేవుడు వరమిచ్చిన పూజారి వరం ఇవ్వలేదు 'అన్న చందంగా సొవ్వా పంచాయితీ కమలబంద,సాగిరి వలస రోడ్డు పరిస్థితి ఉంది. ప్రభుత్వం నిధులు మంజూరు చేసినప్పటికీ రోడ్డు నిర్మించడంలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఏళ్లు గడుస్తున్న రోడ్డు నిర్మాణం పనులు జరగడం లేదు. దీంతో అధికారుల నిర్లక్ష్యం ఆ గ్రామస్తులకు శాపంగా మారింది.

మండలంలోని సొవ్వా పంచాయితీ కమలబంధ, సాగిరివలసకు గ్రావెల్ రోడ్డు నిర్మాణం కోసం రూ 49లక్షలు నిధులు మంజురవ్వగా సంబంధిత కాంట్రాక్టర్ పనులు ప్రారంభించినట్లు చూపించడానికి మధ్య మధ్యలో పనులు చేస్తున్నట్లు చూపించి మధ్యలో పనులు నిలిపి వేస్తున్నారని ఆ గ్రామాల గిరిజనులు అంటున్నారు. ఎన్నో సార్లు ఇలానే చేస్తున్నారు తప్ప పనులు పూర్తి చేయడం లేదని, దీంతో వర్షాలు కురిసినప్పుడు మళ్లీ రోడ్డుపైనున్న మట్టి కొట్టుకుపోవడం జరుగుతుండడంతో రోడ్డు అధ్వానంగా మారుతుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన రోడ్డుకు మోక్షం కలగడం లేదని,

రోడ్డు మార్గం సరిగా లేకపోవడంతో వాహన రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు

ఆ గ్రామాల గిరిజనులు ఎవరికైనా ఆరోగ్య సమస్యలు తలెత్తితే అంబులెన్స్ వాహనాలు కూడా వెళ్లలేని దుస్థితి దీనివల్ల సకాలంలో వ్యాధిగ్రస్తులను ఆస్పిటల్కు తరలించలేక పోతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గిరిజనులు పండించే అటవి ఉత్పత్తులు వారపుసంతలో తరలించలన్నా,మండల కేంద్రమైన దుంబ్రిగుడ పరిధిలో, అరకులోయ పరిధిలో అత్యవసర పరిస్థితుల్లో వెళ్లాలన్నా కాలినడకే ఆ గ్రామస్తులకు శరణ్యమవుతుంది. తక్షణమే అధికారులు, ప్రభుత్వం స్పందించి మంజూరైన మా రోడ్డును నిర్మించి,డ్రైనేజీ సమస్యలు తీర్చాలని కమలబంధ, సాగిరివలస గ్రామస్తులు కోరుతున్నారు.

**-రవాణాకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం**



రోడ్డు నిర్మాణానికి రోడ్డు నిర్మాణానికి సుమారు మూడేళ్ల క్రితం నిధులు మంజూరు అయ్యాయి. అధికారులు, కాంట్రాక్టర్ పనులు పనులు ప్రారంభించినట్లు చూపించి నిలిపేశారు. దీంతో రవాణా సౌకర్యానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. పలుమార్లు ప్రజాప్రతినిధులకు సంబంధిత ఉన్నత స్థాయి అధికారులు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు. తక్షణమే రోడ్డు నిర్మించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలి.

-వంతల గురు నాయుడు. (కమలబంధ గ్రామస్తుడు).

---

# మీకోసం లో డిగ్రీ కళాశాల మంజూరు కోసం జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం

**ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు కె.వి.రమణ**



దేవరాపల్లి సెప్టెంబర్23 మనం న్యూస్ :ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు కె.వి.రమణ,ఉప అధ్యక్షుడు కోరుపోలు శ్రీను ఆధ్వర్యంలో సోమవారం అనకాపల్లి కలెక్టర్ కార్యాలయం లో మీకోసం (స్పందన) కార్యక్రమంలో కలెక్టర్ ని కలసి దేవరాపల్లికి డిగ్రీ కళాశాల ఆవశ్యకతను మరియు ఇంటర్మీడియట్ విద్యార్థులకు బాలికల కు హాస్టల్ సౌకర్యాన్ని కల్పించాలని జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక సభ్యులు కలెక్టర్ తో మాట్లాడుతూ దేవరపల్లికి అనుకొని సుమారుగా 200 గిరిజన గ్రామాలు కలవని విద్యార్థిని విద్యార్థులు డిగ్రీ కళాశాల లేనందున ఇంటర్మీడియట్ బాలికలకు హాస్టల్ వసతి సౌకర్యం లేనందున కొంతమంది పదవ తరగతితోనే చదువుకి పులిస్టాప్ పెడుతున్నారనిదీనికి, ఇంకొంతమంది ఆర్థికంగా సుధీర్ ప్రాంతాలకు వెళ్లి చదువుకొనలేక చదువును కొనసాగించలేకపోతున్నారని కలెక్టర్ కి వివరించారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ తప్పకుండా ఈ యొక్క దరఖాస్తును ప్రభుత్వానికి నివేదించి డిగ్రీ కళాశాల మరియు ఇంటర్మీడియట్ బాలికలకు వసతి సౌకర్యాన్ని కల్పించే దానికి ప్రయత్నం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక మండల సభ్యులు గంగవంశం సంతోష్,గుల్లిపల్లి రవి, చొక్కాకుల రమణ, తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ ఒడిలో గాంధీ సెంటర్ గణనాధుడు

రాజవొమ్మంగి, మనం న్యూస్: మండల కేంద్రమైన రాజవొమ్మంగి గాంధీ సెంటర్ లో వినాయక ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన గణేశుడు 15 రోజుల పాటు భక్తులు ఇచ్చే పూజలు అందుకని 16వ రోజు నాడు భక్తులు తల్లి గంగమ్మ ఒడికి చేర్చారు. గ్రామపుర వీదుల్లో బాజా భజంత్రిలుతో డప్పు వాయిద్యాలు చిన్నారుల సంస్కృతిక నృత్యాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. బాన సంచాలు పేలిళ్ళు, ఆకాశాన్ని అంటుతున్న తారాజువలు, డీజే సౌండ్లు నేపథ్యంలో భక్తులు ఆనంద కోలాహలంతో స్వామివారి ఊరేగింపు వట్టిగడ్డ కాలువ వరకు సాగింది. స్థానిక శాంతినగర్ కల్వర్ట్ బ్రిడ్జి వద్ద కాలువ నీటిలో గణనాధుని నిమజ్జనం చేశారు. నాయకులు గొల్లపూడి పెద్దిరాజు, సిహెచ్ అప్పారావు,కుసరాజు, మోహన్ కుమార్, సావిత్రి, దేవర దేవి, శాంతి కుమారి తదితరులు ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో భక్తులు,మహిళా భక్తులు, చిన్నారులు ఉన్నారు. స్థానిక సిఐ ఎన్ సన్యాసి నాయుడు ఆధ్వర్యంలో ఎస్ ఐ ఈ ఎల్ నరసింహ మూర్తి నేతృత్వంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు విధులు నిర్వహించారు.



---



# కేజీహెచ్‌లో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ సుడిగాలి పర్యటన

**వైద్య సేవలపై ఆరా తీసిన ఎమ్మెల్యే కేజీహెచ్ లో మరిన్ని సదుపాయాల కల్పనకు కృషి**

విశాఖపట్నం, సెప్టెంబరు 23 మనం న్యూస్:- విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ కేజీహెచ్ లో సుడిగాలి పర్యటన చేపట్టారు. కేజీహెచ్ సూపరింటెండెంట్ శివానంద తో కలసి వివిధ విభాగాల లలో వున్న రోగులను ప్రత్యక్షంగా కలసి, వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవలు , వైద్య సిబ్బంది పనితీరు పై రోగులతో చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ వైద్య సేవలు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. రానున్న రోజులలో మరింత అభివృద్ధి చేయుటకు ప్రణాళిక రూపొందించామని అన్నారు. మరిన్ని సదుపాయాలు తొ పాటు, మెరుగైన వైద్య సేవలు అందిస్తామని అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రెహమాన్ ఆధ్వర్యంలో భారతి గరి స్వంత నిధులతో కేజీహెచ్ లో కార్డియాలజీ వార్డ్ లో ఈసీజీ మానిటర్, బీపీ ఆపరేటర్లను ప్రారంభించారు. కార్యక్రమంలో కూటమి నేతలు, నాయకులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



---

# కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యం గిరిజన బాలిక లక్ష్మీ ప్రియ మృతి

**డెంగ్యూ లక్షణాలతో జూనియర్ కళాశాల విద్యార్థి మృతి గిరిజన గిరిజన విద్యార్థుల ప్రాణాలకు 6000 వేల రూపాయలు వెలకట్టిన యాజమాన్యం!**

పెదబయలు సెప్టెంబర్ 23మనం న్యూస్ : అల్లూరి సీతారామరాజు జిల్లా, పెదబయలు మండలం గంపరాయి పంచాయతీ తురకలవలస గ్రామానికి చెందిన, పూజారి లక్ష్మీ ప్రియ తండ్రి రాంబాబు, తన యొక్క కుమార్తె అల్లూరి జిల్లా పాడేరు జూనియర్ కళాశాల మొదటి సంవత్సరం బైపిసి గ్రూప్ చదువుతున్న తరుణంలో ఈ మొదటి నెల సెప్టెంబర్ మొదటివారం నుంచి అనారోగ్యంతో కళాశాలలోని ఉంటుంది, గత రెండు వారాల నుండి పూర్తిస్థాయిగా జ్వరంతో ఇంట్లో చేరిందని తండ్రి అన్నారు, ఇంతలో పూర్తిస్థాయిగా జ్వరంతో మంచన్న పడ్డది, ఈ విషయంపై కళాశాల యాజమాన్యానికి తెలియపరచము కానీ పట్టించుకోవడంలేదని ఆయన అన్నారు ఇంతలో పూర్తిస్థాయి అనారోగ్యం విసవించడం ద్వారా శుక్రవారం పాడేరు జిల్లా ఆసుపత్రికి తరలించమని, అప్పటికి రక్త పరీక్షలు నిర్వహించగా, డెంగ్యూ లక్షణాలు కావడం ద్వారా పూర్తిస్థాయి వైద్యం మేము అందించలేమని, ఆస్పత్రి సిబ్బంది తెలపడంతో కళాశాల వార్డెన్ తో ఫోన్ చెయ్యగా డెంగ్యూ లక్షణాలు కాబట్టి తక్షణమే కే జి హెచ్ లో మీ అమ్మాయిని తీసుకు వెళ్ళండి అని వార్డెన్ తెలిపారని, తల్లి తండ్రి అన్నారు, పాడేరు నుంచి శనివారం విశాఖపట్నం కేజీ ఎచ్ తరలించమని, ఆదివారం సెలవు కావడంతో పూర్తిస్థాయి ప్లేట్లెట్స్ పడిపోవడంతో అక్కడికక్కడే మృతిచెందగ, మా స్వాగృహమందు తీసుకువచ్చి దాన సంస్కారాలు నిర్వహించమని, తెలిపారు, ఇప్పటివరకు కలసల యాజమాన్యం కానీ ప్రభుత్వ అధికారులు గానీ స్పందించడం లేదని కన్నీరు మున్నీరవుతున్నారు కుటుంబీకులకు తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని మాకు న్యాయం చేయాలని ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. విద్యార్థిని మృతికి కారణమైన సిబ్బందికి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులు పర్యవేక్షించాలని కోరారు.





## ల్యాండ్ ఫుల్లింగ్ భూములు రిజిస్ట్రేషన్ అయ్యే వరకు పనులు అడ్డగిస్తాం

**జిల్లా కలెక్టర్ ఫిర్యాదు**



అనకాపల్లి, సెప్టెంబర్ 23 (మనం ప్రతినిధి): మండలంలో కుంచంగి గ్రామ రెవెన్యూ పరిధిలో ల్యాండ్ ఫుల్లింగ్ కి భూములు ఇచ్చిన వారికి తిరిగి రిజిస్ట్రేషన్ చేయాల్సిన భూములు చెయ్యలేదని తక్షణమే మాకు ఇవ్వాల్సిన భూమి రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చేవరకు మా స్థలములో ఎటువంటి కట్టడాలను కట్టేందుకు అనుమతించబోమని దీనిపై తగు చర్య వీలైనంత తొందరగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్కు విజయ్ కృష్ణన్ కి వినతి అందజేశారు. కార్యక్రమంలో బొడ్డు. లక్ష్మి, గొంతుని ఈశ్వరమ్మ, పొన్నాడ నాగమణి, బొర్రా ప్రసాదు, ముత్యాల కోటేశ్వరరావు, బుర్ర లక్ష్మి, ఇంటి లీలావతి, ఇంటి పార్వతి, పూల రామారావు తదితర 25 మంది రైతులు పాల్గొని రిజిస్ట్రేషన్లు అయ్యేవరకు మా భూముల్లో జరుగుతున్న వి.ఎం.ఆర్.డి.ఏ పనులు అడ్డగిస్తామని వినతిపత్రం అందజేశారు.



## ఆర్జీదారులతో పోటెత్తిన జిల్లా కలెక్టర్ కార్యాలయం

అనకాపల్లి సెప్టెంబర్ 23 మనం బ్యూరో:- సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పిజిఆర్ఎస్) కు అర్జీదారులతో కోలాహలంగా మారింది.ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థలో సమస్యల పరిష్కారం కోరుతూ దరఖాస్తులు ఇచ్చేందుకు వచ్చిన వారి వద్ద నుంచి సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ వినతుల స్వీకరించారు.ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ తో పాటు,జిల్లా జాయింట్ కలెక్టర్ జాహ్నవి, జిల్లా రెవెన్యూ అధికారి దయానిధి, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వై శ్రీనివాసరావు వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను తక్షణమే ఉప సంహరించుకోవాలి

**కార్మికుల వ్యతిరేక విధానాలకు నిరసనగా బ్లాక్ డే సిఐటియు జిల్లా నాయకులు శ్రీనివాసరావు**




కసింకోట సెప్టెంబర్ 23 మనం న్యూస్:- సోమవారం కశింకోటలో సి.ఐ.టి.యు.ఆధ్వర్యంలో కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు అంగన్వాడీ, ముఠా, పంచాయతీ శానిటేషన్, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ తదితర ప్రజా సంఘాల కార్మికులు బ్లాక్ డే నిర్వహించి తమ నిరసనను తెలియజేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సి.ఐ.టి.యు. జిల్లా నాయకులు దాకారపు శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్మికులు తమ పూర్వ తరాలు బ్రిటిష్ కాలం నుండి ప్రపంచవ్యాప్తంగా అనేక పోతాలు చేసి సాధించుకున్న హక్కులను, చట్టాలను మనదేశంలో కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం హరించే విధంగా విధానాలు రూపొందిస్తుందని విమర్శించారు. ఇప్పటివరకు ఉన్న 44 రకాల కార్మిక చట్టాలను కుదించేసి కేవలం నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి వేస్తుందని అన్నారు. దీనివలన కార్మికులకు చాలా నష్టం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం కార్పొరేట్ శక్తులకు, బడా పారిశ్రామికవేత్తలకు అడుగులకు మడుగులొత్తే విధంగా, వారికి అనుకూలంగా, అధిక లాభాలు ఉండేటట్లు,, కార్మికులకు మాత్రం నష్టం కలిగించేటట్లు తయారు చేస్తున్న ఈ లేబర్ కోడ్స్ ను తక్షణమే రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే ఫార్మా వంటి కంపెనీలలో కార్మికుల ప్రాణాలకు ముప్పు కలిగిస్తున్న యాజమాన్యాల కు కొమ్ము కాస్తూ కార్మికుల ప్రాణాలకు వెలకెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భద్రతా ప్రమాణాలను కంపెనీలలో పాటించడం లేదని, పి.ఎఫ్., ఈ.ఎస్.ఐ. వంటి సౌకర్యాలు కల్పించడం లేదని, కనీస వేతనాలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఇన్సెంటివులు, బోనస్సు ,తదితర ఇటువంటి బెనిఫిట్స్ ను కూడా అమలు చేయడం లేదని అయినప్పటికీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని అన్నారు. ముఠా కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని, ముఠా కార్మికులకు పెన్షన్ సౌకర్యము కలుగు చేయాలని, అంగన్వాడి వంటి ప్రభుత్వ స్కీములలో పనిచేస్తున్న వర్కర్స్ కు రిటైర్మెంట్ బెనిఫిట్స్, కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించాలని, శానిటేషన్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కొంతమంది శానిటేషన్ వర్కర్స్ ని ఏవో కొద్ది కంపెనీలు స్పాన్సర్ చేస్తే జీతాలు వస్తున్నాయని ఆ యాజమాన్యాలు వీరిని తీసివేస్తే ఉద్యోగాలు కోల్పోవాల్సి వస్తుందని అన్నారు. బిల్డింగ్ వర్కర్స్ కి ఇప్పటివరకు ఉన్న కార్మిక సంక్షేమ బోర్డు నుండి గత ఐదు సంవత్సరాలుగా ఇటువంటి ఆర్థిక సహాయం అందలేదని, కొత్త ప్రభుత్వం ప్రకటించిన విధంగా 50 సంవత్సరములు నిండిన వారికి పెన్షన్ సౌకర్యం కల్పించి వారి కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సి.ఐ.టి.యు. జిల్లా నాయకులు దాకారపు శ్రీనివాసరావు , ఎం. నారాయణమ్మ , బి. సత్యవతి, గంప దొరబాబు, పి. అప్పారావు, జి .లోవరాజు, కె. సత్తిబాబు, జి. సత్తిబాబు, జే. సూరిబాబు , బి .పోతురాజు,పిల్లి సూరిబాబు ,అప్పారావు, లక్ష్మి, తదితర ప్రజా సంఘాల కార్మికులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర-2047 లక్ష్యంతో కూడిన ప్రణాళికలు అధికారులు రూపొందించాలి

**స్వర్ణాంధ్రప2047 గోడపత్రిక ఆవిష్కరణ జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్**



అనకాపల్లి, సెప్టెంబర్ 23 మనం బ్యూరో: స్వర్ణాంధ్ర-2047 లక్ష్యంతో కూడిన ప్రణాళికలు రూపొందించాలని అధికారులను జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా అధికారులకు స్వర్ణాంధ్ర-2047 లక్ష్య సాధనకై దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ మాట్లాడుతూ జిల్లాలో స్వర్ణాంధ్ర విజన్ ప్లాన్ అక్టోబర్ 15వ తేదీ నాటికి రూపొందించాలని తెలిపారు. ఈనెల 30వ తేదీలోగా మండల స్థాయిలో ప్రణాళికలు రూపొందించి నివేదిక పంపాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఇదే క్రమంలో స్వర్ణాంధ్ర కొరకు రానున్న ఐదేళ్లకు వార్షిక ప్రణాళిక రూపొందించాలన్నారు. ప్రతి ఏటా లక్ష్యం ఏంటో వార్షిక ప్రణాళికలో పొందుపరుస్తూ డాక్యుమెంటరీ సిద్ధం చేయాలన్నారు. జిల్లాలో పారిశ్రామికవాడను కీలకంగా తీసుకొని పారిశ్రామిక అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలన్నారు. జిల్లాలోని టూరిజం, టెంపుల్ టూరిజం అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలన్నారు. వ్యవసాయ, ఉధ్యాన, మత్స్య రంగాల్లో ప్రస్తుత విస్తరణ, దిగుబడులు, తదితర అంశాలను ప్రణాళికలో పొందుపరచాలన్నారు.కళాశాలల్లో మరియు పాఠశాలల్లో విజన్ ఆంధ్ర 2047 కాంపిటీషన్స్ కండక్ట్ చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా విజన్ ప్రణాళికలో నైపుణ్యాభివృద్ధి, రూరల్ డెవలప్మెంట్, ప్లానింగ్, అగ్రికల్చర్, సర్వీస్ సెక్టార్ వంటి రంగాలలో అనుభవం ఉన్న వారిని భాగస్వాములను చేయాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా స్వర్ణాంధ్ర ఏ2047 గోడ పత్రికను జిల్లా అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ప్రారంభించారు.

## ఘనంగా దివంగత నేతల 6వ వర్ధంతి

అనంతగిరి సెప్టెంబర్ 23 (మనంన్యూస్)దివంగత నేతలు స్వర్గీయ కిడారి సర్వేశ్వరావు,సివేరి సోమ వారి 6వ వర్ధంతి పురస్కరించుకొని సోమవారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమం లో బాగంగా అనంతగిరి మండలం టీడీపీ నాయకులు దివంగత నేతల ఘాట్ అరకువేలి పాడేరు లో దర్శించి ఇరు స్వర్గీయులకు స్మరిస్తూ ఘన నివాళి అర్పించారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు అంటి పార్టీ బుచ్చిబాబు మండల ఉప అధ్యక్షులు సమర్డి దొన్ను అరకు పార్లమెంట్ కార్యదర్శి సుందర్రావు మాజి సర్పంచులు వార్డు నెంబర్లు జంబూ హరి సినియర్ నాయకులు చందర్ రావు బాక నాగేష్ గుజ్జెలి రాముర్తి కలరాజు క్రిష్ణ యువ నాయకులు పలువురు నాయికులు కార్యకర్తలు పాల్గొన్నారు



# తున్నూరు గ్రామానికి తారురోడ్డు మంజూరుకు కృషి చేయాలని వినతి

**తెలుగు యువత అధ్యక్షుడు మఠం విజయభాస్కర్ కు వినతి పత్రం అందజేసిన ఆదివాసి జేఏసీ,బిజెపి నాయకులు**



దేవి పట్నం సెప్టెంబర్ 23 (మనం న్యూస్ ):తున్నూరు గ్రామానికి మరియు మారుమూల గ్రామాలకు తారు రోడ్లు మంజూరు చేయాలని తెలుగు యువత అధ్యక్షుడు మఠం విజయభాస్కర్ కు వినతి పత్రం అందజేసామని ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్, బిజెపి మండల అధ్యక్షుడు కారం రామన్న దొర,బిజెపి జిల్లా కార్యదర్శి కుండ్ల కృష్ణారెడ్డి తెలిపారు.

ఈ సందర్భంగా ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్,బిజెపి జిల్లా కార్యదర్శి కుండ్ల కృష్ణారెడ్డి,బిజెపి మండల అధ్యక్షుడు కారం రామన్న దొర మాట్లాడుతూ... అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం దేవీపట్నం మండలం తున్నూరు గ్రామపంచాయతీ పరిధిలోని వేములకొండ గ్రామం నుండి తున్నూరు గ్రామం వరకు సుమారు నాలుగు కిలోమీటర్ల వరకు రోడ్డు మొత్తం గోతులమయంగా ఉండటంతో వర్షాకాలం ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. కావున తున్నూరు గ్రామం వరకు తక్షణమే తారు రోడ్డు మంజూరు చేయాలని,దేవారం గ్రామపంచాయతీ పరిధిలోని రోడ్లు, శరభవరం గ్రామపంచాయతీ పరిధిలోని రోడ్లు, ఇందుకూరు గ్రామపంచాయతీ పరిధిలోని రోడ్లు, ఈ రామన్నపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని రోడ్లు,చొప్ప కొండ గ్రామపంచాయతీ పరిధిలోని రోడ్లు తోపాటు మరియు మారుమూల గ్రామాలకు తారు రోడ్లు మంజూరు చేయాలని, దేవీపట్నం మండల పరిధిలోని వెలగ పల్లి గ్రామం వద్ద ఉన్న సీత పల్లి వాగుకు బ్రిడ్జి నిర్మించాలని మొదలైన సమస్యలపై ఆదివాసి జేఏసీ,బిజెపి నాయకుల ఆధ్వర్యంలో రంపచోడవరం తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయ భాస్కర్ కు వినతి పత్రం అందజేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవీపట్నం బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ముర్ల బాపూజీ రెడ్డి,పి. రాజారెడ్డి పల్లాల సుధాకర్ రెడ్డి,కె.రామిరెడ్డి,కె.ప్రసాద్ రెడ్డి,కె.పవన్ కుమార్ రెడ్డి,ఎం.సంజీవరెడ్డి, కె.సత్యనారాయణరెడ్డి, పి.విశ్వ రెడ్డి,ఎం.శరభ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు చేసిన మంచి ఇంటింటికి ప్రచారం

రాజవొమ్మంగి మనం న్యూస్ : మండలం లోని మారేడుబాక పంచాయతీ ఉర్లాకులపాడు గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వందరోజులు ఎన్డీయే కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలకు చేసిన మంచిని ఇంటింటికీ వెళ్లి వివరించడం జరిగింది. పించన్ 4000కు పెంపు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు,మెగా డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల, అన్నా క్యాంటీన్ లు ఏర్పాటు,ధాన్యం కొనుగోలు బకాయిలు చెల్లింపు,ఉద్యోగులకు,పెన్షనర్లకు ఒకటో తారీఖు నే జీతాలు చెల్లింపు తదితర అంశాలను ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి భాస్కర్ వారు చేస్తున్న సేవాకార్యక్రమాలు ప్రజలకు వివరించడం జరిగింది. అందుకే ఇది మంచి ప్రభుత్వం అని చెప్పడం జరుగుతుందని. తెలుగుదేశం మండల నాయకులు



గణజాల తాతారావ్ అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కోసూరి బుజ్జిచిన్నాలమ్మ, బూత్ ఇన్చార్జి కొచ్చా కాసులమ్మ, ఉర్లాకులపాడు తెలుగుదేశం పార్టీ నాయకులు కోసూరి మల్లిరెడ్డి, వడుగుల నాగరాజు,కించి వెంకటరెడ్డి,డౌనూరి రమణ,మాజీ సర్పంచ్ కోసూరి గంగ, కోన అప్పలకొండ,కోసూరి మణి,కోసూరి భారతి,సచివాలయం ఉద్యోగి కె.సహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

# చింతూరు సంతపాకల చర్చిపై ప్రజల ఫిర్యాదు

**మతసామరస్యాన్ని కాపాడండి**



చింతూరు మనం న్యూస్ సెప్టెంబర్ 23: చింతూరు మండలం, చింతూరు సంతపాకల వీధి లో చర్చీ నిర్వాహకులపై గ్రామస్థులు ఏ ఎస్ పి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో వారు చర్చి నుండి అధికంగా మైక్ సౌండ్ పెట్టడం వల్ల గ్రామస్తులకు తీవ్ర అసౌకర్యం కలుగుతోందని పేర్కొన్నారు. చర్చిలో మైక్ సౌండ్ వల్ల శబరి ఒడ్డు ప్రాంతంలోని ప్రజలకు ఇబ్బందులు పెరిగాయని, అలాగే పాస్టర్లు హిందూ దేవుళ్లపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేస్తూ మత మార్పిడికి యత్నిస్తున్నారని ఆరోపించారు. చర్చి నిర్వాహకులు అనుమతులు లేకుండా అధిక శబ్దంతో ప్రార్ధనలు నిర్వహిస్తూ హిందూ ప్రజలకు భయాందోళన కలిగిస్తున్నారని, వీధుల్లోకి వచ్చి బలవంతంగా బైబిల్ ఇవ్వడం, వారి ఇళ్ల వద్ద ప్రార్ధనలు చేయడం వంటి చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. ఇలాంటి కార్యకలాపాలు గ్రామంలోని మత సామరస్యాన్ని దెబ్బతీస్తున్నాయని, వెంటనే చర్యలు తీసుకోవాలని ఏఎస్పీని కోరారు. ఫిర్యాదుదారులు తమ అభ్యంతరాలను తెలియజేసినప్పుడు చర్చి నిర్వాహకులు ప్రతిస్పందనలో దాడులకు పాల్పడ్డారని కూడా వాపోయారు. వేరే ప్రాంతాల నుంచి వచ్చిన వ్యక్తులు పాస్టర్ల పేరుతో గ్రామస్థులపై వ్యక్తిగత దూషణలు చేస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి సంఘటనలు గ్రామంలో మత సంఘర్షణలకు దారితీసే ప్రమాదముందని, పరిస్థితిని పరిగణలోకి తీసుకుని చింతూరు ప్రాంతంలో మత సామరస్యాన్ని కాపాడే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు

# నూతనంగా బాధ్యతలు చేపట్టినటువంటి ఎస్సై కే షరీఫ్

దేవీపట్నం సెప్టెంబర్ 23 (మనం న్యూస్): అల్లూరి సీతారామరాజు జిల్లా దేవీపట్నం మండలం పోలీస్ స్టేషన్ కి నూతనంగా బాధ్యతలు చేపట్టినటువంటి ఎస్సై కే షరీఫ్ గారిని కలిసిన దేవీపట్నం మండల టిడిపి నాయకులు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మరి శెట్ల వెంకటేశ్వరరావు(బుజ్జి),మాజీ మండల అధ్యక్షుడు తైలం గంగాధర్ రావు, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి చవళం శివరామకృష్ణ, నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్ కేసవరపు చంద్రకుమార్ (మీ పండు), మాజీ ఎంపీటీసీలు ముచ్చు చిన్ని,చారపు రాంబాబు,మాజీ ప్రధాన కార్యదర్శి కీర్తి గంగరాజు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు పల్లపాటి నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు ఇరేటి బ్రహ్మాజీరావు,కమ్మేల రాంబాబు,రాచ శ్రీనివాస్ రెడ్డి,రమేష్,దబ్బా నానితదితరులు పాల్గొన్నారు...





# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమానికి ఐదు అర్జీలు

భీమునిపట్నం, సెప్టెంబర్ 23, మనం న్యూస్: భీమిలి జోనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమానికి ఐదు అర్జీలు వచ్చినట్లు భీమిలి జోనల్ కార్యా లయం సుపరింటెండెంట్ ఎస్.శ్రీనివాసరావు తెలిపారు. ఉదయం 11 గంటల నుండి మధ్యా హ్నం 1 గంట వరకు నిర్వహించిన ప్రజా ఫిర్యా దుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమానికి ఇంజనీరింగ్ విభాగానికి -3, యుసిడి విభాగానికి -1, ప్రజారోగ్యం విభాగా నికి -1 వచ్చినట్లు చెప్పారు. తదుపరి చర్యలకు సంబందిత శాఖాధిపతులకు పంపినట్లు ఆయన తెలిపారు.



# మండల స్థాయి క్రీడా పోటీలు

తగరపువలస, సెప్టెంబర్ 23, మనం న్యూస్: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి ఆటల పోటీలకు ఎంపికలు చిట్టివలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రారంభం అయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీడీపీ నాయకులు కొప్పల రమేష్, వార్డు అధ్యక్షులు తమ్మిన సూరిబాబు, జిల్లా పార్లమెంటరీ సెక్రటరీ పిట్టా సురేష్ లు జ్యోతి ప్రజ్వలన చేశారు. మూడు రోజుల పాటు జరగనున్న పోటీలలో పాల్గొనే విద్యార్థులకు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు, రెసిడెన్సియల్ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో దొంతల పైడ్రాజు, కొప్పల కృష్ణ, కోసూరి రాంబాబు, మద్దుల సుబ్బారావు, తాటిపూడి అప్పలరాజు, గరే సదానంద, దండి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైవాడ వినాయకుని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యేగవిరెడ్డి రామానాయుడు

దేవరాపల్లి సెప్టెంబర్ 23 మనం న్యూస్ : మండలంలోని రైవాడ కాలని నందు శ్రీ కార్య సిద్ధి హనుమాన్ ఆలయం నందు వినాయక ఉత్సవాలు భాగంగా ఏర్పాటు చేసినటువంటి వినాయక స్వామి వారిని ఆదివారం మాడుగుల మాజీ ఎమ్మెల్యే రామానాయుడు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అన్నదాన ఏర్పాటు చేస్తున్న కమిటీ వారికి 40 వేల రూపాయలు విరాళం అందజేశారు. ఈ కార్యక్రమం%ఎ%లో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు చల్లా నానాజీ ,చల్లా శ్రీనివాసరావు, మండల జనసేన ఉపాధ్యక్షులు ముచ్చు



దుర్గారావు,ఆలయ ధర్మకర్త దుక్క ఈశ్వరరావు,కమిటీ సభ్యులు ఎడ్ల ఎరుకునాయుడు,ఎడ్ల నాగరాజు, దాలి బోయిన నాగరాజు,చల్లా గంగు నాయుడు, కొత్తూరు రాజు, కూటమి నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర ఏ 2047 భవిష్యత్తుకు నాంది

**చింతూరు ఐటిడిఏ పిఓ అపూర్వ భారత్**

చింతూరు, మనం న్యూస్ సెప్టెంబర్ 23:భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్వర్ణాంధ్ర ఏ విజన్2047 అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని చింతూరు ఐటిడిఏపీఓ శ్రీ అపూర్వ భారత్, సబ్ కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం వికసిత్ భారత్ ఏ 2047ప్రణాళికలో భాగం అని ఆయన వివరించారు.

స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్ ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశవ్యాప్తంగా ప్రధాన వృద్ధి కేంద్రంగా ఎదిగేలా కార్యాచరణ ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. ఇందులో ఐటిడిఏ చింతూరు పరిధిలో విద్య, నైపుణ్యం, ఆరోగ్యం, సామాజిక సంక్షేమం, మౌలిక సదుపాయాలు, కనెక్టివిటీ, పర్యావరణ సుస్థిరత, పర్యాటకం అభివృద్ధి వంటి ప్రధాన అంశాలపై దృష్టి పెట్టి, 2047 నాటికి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు పకడ్బందీగా ప్రణాళికలు రూపొందించామని తెలిపారు.

ప్రభుత్వం ఈ స్వర్ణాంధ్ర విజన్ లో ప్రజల అభిప్రాయాలను సమీకరించేందుకు నాలుగు మండలాల ప్రజలు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగ ఉద్యోగులుస్వర్ణాంధ్ర ఏ 2047 సమావేశాలలో పాల్గొని, క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి విలీన మండలాల అభివృద్ధికి ప్రజా ప్రతినిధులు, మేధావులు సలహాలు, సూచనలను ఇవ్వాలని కోరారు. స్వర్ణాంధ్ర రూపకల్పనలో భాగస్వామ్యంగా ప్రజల అంకితభావం ఎంతో ముఖ్యమని శ్రీ అపూర్వ భారత్ తెలియజేశారు



# ఆశ్రమ విద్యార్థులపై, నిర్లక్ష్యం తగదు

**జిల్లా ఆస్పత్రిలో సిటి స్కానింగ్ లేక రోగుల అవస్థలు**

**వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ,గిరిజన సమాఖ్య**

పెదబయలు సెప్టెంబర్ 23మనం న్యూస్ : గిరిజన సంక్షేమ ఆశ్రమ విద్యార్థుల రోజురోజు అనారోగ్య బారిన పడి జిల్లా ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నరు. విద్యార్థుల అనారోగ్య బారిన పడితే స్కూల్ యాజమాన్యం విద్యార్థిని, విద్యార్థులకు ఆస్పత్రిలో ఎడ్మిట్ చేసి, విద్యార్థుల తల్లిదండ్రులకు అప్పజెప్పి చేతులు దులుపుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. విద్యార్థుల ఆరోగ్య విషయాలపై గిరిజన సంక్షేమ శాఖ ఐటీడీఏ అధికారులకు కూడా వాటిపై పర్యవేక్షణ పూర్తి లోపం అని వారన్నారు. పెదబయలు మండలం కిముడు పల్లి, గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న కిలో రోహిత్ తండ్రి సూరిబాబు పదోవ తరగతి అనారోగ్య సమస్యతో పాడేరు జిల్లా ఆస్పత్రిలో విద్యార్థి 18వ



తేదీన పి ఈ టి ఉపాధ్యాయులు వచ్చి అడ్మిట్ చేశారు. వారం రోజుల తర్వాత ప్రధానోపాధ్యాయులు వచ్చి కనిపించుకుని వెళ్లారని వారన్నారు. ఆశ్రమ విద్యార్థుల ఆరోగ్య సమస్యలపై గిరిజన సంక్షేమ శాఖ అధికారులు ప్రత్యేక చొరవ చూపించాలని వారన్నారు.

అదేవిధంగా జిల్లా ఆసుపత్రిలో వారం రోజులుగా సిటీ స్కానింగ్ లేకపోవడంతో బయట ప్రైవేటు డబ్బులు పెట్టి సిటీ స్కానింగ్ చేసుకోవాల్సిన పరిస్థితి వస్తుంది. డబ్బులు లేని అమాయకులు ఏమి దిక్కుతోచక, ప్రైవేటు స్కానింగ్ చేయించుకోకపోవడంతో పేషెంట్లకు ట్రీట్మెంట్ చేయడం జాప్యం జరుగుతుందని, సిటీ స్కానింగ్ ఉపయోగములో లేని కారణంగా కొంతమంది పేషెంట్లకు వైజాగ్ లో రిఫరల్ చేయవలసిన పరిస్థితి వస్తుందని సిటీ స్కానింగ్ మరమ్మత్తులు చేసి ఉపయోగం లో తీసుకురావాలని వారు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పెదబయలు జెడ్పిటిసి కూడ బొంజు బాబు, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడ రాధాకృష్ణ. పెదబయలు మాజీ ఎంపీపీ ఉమామహేశ్వరరావు, వైసీపీ సీనియర్ నాయకులు ఎస్ కొండబాబు, విశ్వనాథం యువరాజు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## జివిఎంసి ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 148 వినతులు

**- నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి**

విశాఖపట్నం, సెప్టెంబరు 23 మనం న్యూస్:- రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (%ూ+=ూ%) కు 148 వినతులు వచ్చాయని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. సోమవారం జివిఎంసి ప్రధాన కార్యాలయం లోని పాత సమావేశ మందిరం లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జివిఎంసి కమీషనరు డా.పి.సంపత్ కుమార్ తో కలిసి ఆమె నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జివిఎంసికి సంబంధించి 148 అర్జీలు/ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా 1వ జోన్ కు 01, 2వ జోన్ కు 21, 3వ జోన్ కు 17, 4వ జోన్ కు 14, 5వ జోన్ కు 18, 6వ జోనుకు 22, 8వ జోన్ కు 17, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 38 ఫిర్యాదులు అందాయని తెలిపారు. అలాగే జివిఎంసి అడ్మినిస్ట్రేషన్ %డ% అకౌంట్సు విభాగమునకు 09, రెవెన్యూ విభాగమునకు 10, ప్రజారోగ్య విభాగమునకు 10, పట్టణ ప్రణాళిక విభాగమునకు 66, ఇంజినీరింగు విభాగమునకు 46, ఉద్యాన వనం విభాగమునకు 03, యు సి డి విభాగానికి 04 కలిపి మొత్తంగా 148 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు.

అనంతరం జీవీఎంసీ కమిషనర్ డా.పి.సంపత్ కుమార్ మాట్లాడుతూ ఈ ఫిర్యాదులకు సంబంధించిన విభాగాధిపతులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను/ ఫిర్యాదులను నిర్ణీత సమయం లో పరిష్కరించాలని జివిఎంసి అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్.సోమన్నారాయణ, ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్, ప్రధాన వైద్యాదికారి డా.నరేష్ కుమార్, డిసి(రెవెన్యూ) శ్రీనివాసరావు, డిడిహెచ్ ఎం.దామోదరరావు, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ ఇ.వాసుదేవరెడ్డి, ఎఫ్.ఎ %డ% ఎ.ఓ మల్లికాంబ, పర్యవేక్షక ఇంజినీర్లు శాంసన్ రాజు, రామమోహనరావు, పి.వి.వి.ఎస్.ఎన్.రాజు, క్రిష్ణారావు, గోవిందరావు,యుసిడి పి.ఓ డి.లక్ష్మి, ఎసిపి-%ఎ% వెంకటరావు, స్పోర్ట్స్ డైరెక్టర్ రాజు, బయోలజిస్ట్ సాంబమూర్తి, ఆర్.ఎఫ్.ఒ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సెల్ సిస్టం) కార్యక్రమానికి 68 ఫిర్యాదులు

**జిల్లా ఎస్పీ ఎం.దీపిక**



అనకాపల్లి, సెప్టెంబర్ 23 మనం బ్యూరో :-జిల్లా పోలీసు కార్యలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన 68 ఫిర్యాదులలో ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు మరియు చీటింగ్ తదితర ఫిర్యాదులు అందాయి.ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ మరియు అదనపు ఎస్పీలు నేరుగా ఫిర్యదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకుని, వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారు.ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీమతి ఎం.దీపిక హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్,ఎల్.మోహన్ రావు, ఎస్పై డి.వెంకన్న పాల్గొన్నారు.

## ఎం.వి.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సమారాధనకు బియ్యం బస్తాలు వితరణ

అనకాపల్లి, సెప్టెంబర్ 24 (మనం ప్రతినిధి): అనకాపల్లి జిల్లా అనకాపల్లి గ్రామం మిరియాల కాలనీ బాయ్స్ వారికి శ్రీ సిద్ధి వినాయక అన్న సమారాధన కార్యక్రమానికి అనకాపల్లి జిల్లా ఎం.వి.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత ప్రముఖ పారిశ్రామికవేత్త వ్యాపారవేత్త ఎంవిఆర్ సూపర్ మెడోస్ అధినేత ముత్యాల వెంకటేశ్వరరావు (ఎంవిఆర్) ఆహ్వానించడం జరిగింది. ముత్యాల వెంకటేశ్వరరావు ఎంవిఆర్ అన్న సమారాధన నిమిత్తం సరిపడ రైస్ మొత్తం విరాళం ఇవ్వడం జరిగింది. ఎంవిఆర్ ఆ సిద్ధి వినాయక ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కుటుంబ సభ్యులందరికీ ఆయురారోగ్యాలు ప్రసాదించి ఇలాంటి ఎన్నో మరెన్నో సహాయ సహకారములు జిల్లా ప్రజలందరికీ అందించాలని కోరుకుంటూ ఎంవిఆర్ చారిటబుల్ ట్రస్ట్ తరపున బియ్యం పాకెట్స్ అందించడం జరిగింది.



# రక్తదాన డోనర్స్ కు సర్టిఫికెట్లు పంపిణీ చేసిన రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు

దేవీపట్నం సెప్టెంబర్ 23(మనం న్యూస్ ): ఈనెల రెండో తేదీన రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఈ శిబిరం రక్తదానం చేసిన డోనర్స్ కు సర్టిఫికెట్స్ పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం దేవీపట్నం మండలం ఇందుకూరుపేట గ్రామంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేశారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు పాల్గొని రక్తదానం చేసిన పలువురికి సర్టిఫికెట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేయడంవల్ల చాలా మంచి జరుగుతుందని అన్నారు. మన 300 ఏంఎల్ రక్తం ఇస్తే వెంటనే మన బోన్స్ లోకి కొత్త రక్త కణాలు సృష్టించబడతాయని, అవి పాత రక్త కణాలు కంటే కొత్తవి ఎంతో శక్తివంతంగా ఉపయోగపడతాయని అన్నారు. రక్తదాన శిబిరం కార్యక్రమం నిర్వహించిన జనసేన, కూటమి నాయకులను ఆయన అభినందించారు. అందరూ కలిసికట్టుగా కూటమి నాయకత్వంలో ఇటువంటి అనేక సేవా కార్యక్రమాలు ముందు ముందు నిర్వహించాలని పిలుపునిచ్చారు. తాను భారతీయ జనతా పార్టీలో చేరేక విస్తృతంగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తానని తెలిపారు. దేశ రక్షణ కోసం అన్ని మతాల వారిని ఒక తాటిపైకి తీసుకురావడానికి కృషి చేస్తానని అన్నారు. అన్నదమ్ముల్లాగా కలిసి ఉంటున్న మన మధ్య విభేదాలు సృష్టించి మనల్ని నాశనం చేయడానికి విదేశీయులు కుట్ర చేస్తున్నారని, ఈ



కుట్రలను ప్రతి ఒక్కరు గమనించాలని అన్నారు. చాప కింద నీరు లాగా మన దేశాన్ని దోచుకోవడానికి, నాశనం చేయడానికి కుట్ర, కుతంత్రాలు చేస్తున్నారని, వాటిని మనం గుర్తించలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఏ మతానికి వ్యతిరేకం కాదని, హిందువుల జోలికి వస్తే మట్టుకు తానే ఎంత దూరమైనా వెళ్తానని హెచ్చరించారు. తాను ఏ మతల వారిని దూషించనని, ఆపదలో ఉన్న ఏ మతం, కులం వారికైనా సాయం చేస్తానని, ఇప్పటికి చాలా వరకు సాయం చేశానని అన్నారు. వెంకటేశ్వర స్వామి, తిరుపతి లడ్డు కల్తీకి కారణమైన వారికి కఠిన శిక్షలు పడే వరకు, హిందువులు, అని రాజకీయ పార్టీ నాయకులు కలిసికట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు. మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, తామర్ల రాంబాబు, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ, మండల టిడిపి అధ్యక్షులు మరిశెట్టి వెంకటేశ్వర రావు, టిడిపి సీనియర్ నాయకులు తైలం గంగాధర్, గోళ్ళ చంటిబాబు, మధుసూదన్ రావు,కేశవరపు చంద్ర కుమార్ (మీ పండు)శివ రామకృష్ణ, జనసేన మండల అధ్యక్షులు చారపు వెంకట రాయుడు తదితరులు పాల్గొన్నారు.



## తారు రోడ్డు నిర్మాణంపై క్వాలిటీ కంట్రోల్ అధికారులు తనిఖీలు

**నర్సీపట్నం కేడిపేట రోడ్డు మార్గంలో మరోసారి తనిఖీలు**

గొలుగడ సెప్టెంబర్ 23 మనం న్యూస్:– నర్సీపట్నం నుండి కృష్ణా దేవి పేట వెళ్లే రోడ్డులో ఆరిలోవ అడవిలో మూడున్నర కిలోమీటర్ల రోడ్డుకు గత ప్రభుత్వంలో నాలుగు కోట్ల 50 లక్షల రూపాయలు మంజూరు చేసారు. ఆ రోడ్డుపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్పీకర్ చింతకాయ అన్న పాత్రుడు ఇటీవల క్వాలిటీ కంట్రోల్ రిపోర్ట్ కావాలని అదేశాలు చేయడంతో సోమవారం ఉదయం ఎన్ఫోర్స్మెంట్ క్వాలిటీ కంట్రోల్ డి ఇ శ్రీహరి బాబు ఆధ్వర్యంలో తారు రోడ్డును గోతులు పెట్టి తనిఖీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా శ్రీ హరిబాబు మీడియాతో మాట్లాడుతూ ఇటీవల ఈ రోడ్డు వేయడం జరిగిందని దీనిపై క్వాలిటీ వెరిఫికేషన్ చేసి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పి ఆర్ క్వాలిటీ కంట్రోల్ డిఇ, క్వాలిటీ కంట్రోల్ జె ఇ. బి కె ఎస్ ఎన్, ఆర్ అండ్ బి, జె ఇ. ప్రసాద్ పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికుల గోడపత్రిక విడుదల



మధురవాడ సెప్టెంబరు 24 మనం న్యూస్: ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, మున్సిపల్ కాంట్రాక్ట్ అండ్ అవుట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటీయు) నాయకులు డిమాండ్ చేశారు.ఈ నెల 30 న రాష్ట్ర వ్యాప్తంగా మహా ధర్నాలు జరగనున్నాయని తెలియజేసారు.ఈ కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రిక ను జీవిఎంసి జోన్ 2 కార్యాలయం సమీపాన అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ,ప్రైవేట్ రంగాల్లో పని చేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలని,అంతవరకు సమాన పనికి సమాన వేతనం 28,728/– రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేసారు.ధరలు విపరీతంగా పెరగడంతో కార్మిక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు.ఇది అన్యాయమన్నారు.ఈ నెల 30 న జీవిఎంసి గాంధీ విగ్రహం వద్ద జరిగే ఈ మహా ధర్నా లో భారీ ఎత్తున పాల్గొని సమాన పనికి సమాన వేతనం సాధించుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటీయు నాయకులు ఎం వి ప్రసాద్, డి అప్పలరాజు,సిహెచ్ శేషుబాబు, ఎస్ రామప్పడు,జీ కిరణ్,బి నరసింగరావు,డీ సూరిబాబు,యు ఆదిలక్ష్మి,బి దుర్గ,బి రాంబాబు,కే రాజు,బి అప్పారావు,తదితరులు పాల్గొన్నారు.

# చీటీలు కట్టాము మోసపోయాం

**న్యాయం చేయాలంటూ మీడియా ముందు గగ్గోలు**
**రూ 14 కోట్లు తో నిందితులు పరారీ, 540 మంది బాధితులు**



విశాఖపట్నం సెప్టెంబర్ 23 మనం న్యూస్: విశాఖ జిల్లా పెందుర్తి, గాంధీనగర్ పరిసరప్రాంతాలలో చీటీలు, ఇంకా దసరా, సంక్రాంతి, వరలక్ష్మి వ్రత చీటీ, సాయిరాం గోల్డ్ లక్కీ డ్రా మొదలగు స్కీమ్ లలో అధిక లాభాలు ఆశ చూపి మధ్యతరగతి వాళ్లం అయిన సుమారు 540 మంది వద్ద నుండి డబ్బులు వసూలు చేసి రూ.14 కోట్లు మోసం చేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారి, సివిల్ కాంట్రాక్టర్ సిల్లా ప్రసాదరావు కుమార్తె కంచి మాధవి , ఆమె కుటుంబ సభ్యులు నుండి మా బాధితులు అందరికి న్యాయం చేయవలసిందిగా బాధితులు కోరారు. ఈమేరకు మీడియా సమక్షంలో తమ గోడు వెళ్ళబుచ్చారు సోమవారం ఉదయం డాబాగార్డెన్స్ వి జే ఎఫ్ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. కొలుపూరి నారాయణమ్మ , మాట్లాడుతూ, ప్రసాద రావు రావు, విజయ లక్ష్మి, దంపతులు కుమార్తె మాధవి 2018 నుంచి చీటీలు నిర్వహిస్తున్నారు. గత ఏడాది డిసెంబర్ నుంచి లబ్దిదారులకు చెల్లింపులు ఆపేసారు. స్థలాలు అమ్మి డబ్బులు ఇస్తానన్నారు. కానీ, 19 మందికి ఐ పినోటీసులు ఇచ్చారు. ఆగస్టు 5 న ఫిర్యాదు, రిమాండ్ వేశారు. అలాగే, 13 న బెయిల్ మీద వచ్చారు. ఎస్సీ, ఎస్టీ లను తమ బాధితుల మీద ఉసిగొల్పుతున్నారు. ముగ్గురు నిందితులు ఇంకా పరారీలో ఉన్నారు. అందరూ మధ్య తరగతి ప్రజలే చీటీలు వేశారు అన్నారు. 2022 నుంచి వరలక్ష్మి వ్రతం చీటీలు, సంక్రాంతి చీటీలు కట్టమని అన్నారు. ప్రసాద రావు ఇంటిపై గతంలో వైసిపి, ఇప్పుడు జన సేన పార్టీ జెండా ఎగురుతున్నాయి అన్నారు. మూడు నెలలకో కొత్త కారు కొంటారు అని గుర్తు చేశారు. ప్రసాద రావు అస్తులు వేలం వేసి ప్రభుత్వం బాధితులు డబ్బులు వాపసు చేయాలని ఆమె కోరారు. పీలా జ్యోతి మాట్లాడుతూ, తనకు 15 లక్షలు 5 లక్షలు మాత్రమే ఇచ్చారు. మరో రెండు నెలలు ఆగితే డబ్బులు ఇస్తాం అని మభ్యబెట్టారు. బ్యాంకు రుణం తీసుకుని మరీ చీటీలు కట్టాను అన్నారు. బాధితులను బెదిరిస్తున్నారు. ప్రజలు అనధికార చీటీలు వేయొద్దూ అని కోరారు. మీడియా సమావేశంలో అధిక సంఖ్యలో బాధితులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రచార కార్యక్రమాల మినహాయింపు ఇవ్వాలి

**సచివాల హెల్త్ సెక్రటరీల నిరసన**
**వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం వద్ద నిరసన,**
**మెమోరండం అందజేత..**



అనకాపల్లి, సెప్టెంబర్ 23 (మనం ప్రతినిధి): వైద్య ఆరోగ్య శాఖలో ఏఎన్ఎం గ్రేట్ 3 (సచివాలయ హెల్త్ సెక్రటరీ) లకు “ఇది మంచి ప్రభుత్వం” ప్రచార కార్యక్రమాల నుంచి మినహాయించాలని, ఎమర్జెన్సీ వైద్య ఆరోగ్యశాఖ పనులకు మాత్రమే తమను వినియోగించాలని ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా ప్రజలకు సరైన టైంలో వైద్య సహాయం అందించలేని పరిస్థితి ఏర్పడతాయని, పని ఒత్తిడి తగ్గించాలని ఈరోజు సాయంత్రం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం వద్ద హెల్త్ సెక్రటరీలు ఏపీ యునైటెడ్ విలేజ్ వార్డ్ హెల్త్ సెక్రటరీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన తెలియజేసారు. ఈ మేరకు డిఎం హెచ్ఓ కు మెమోరాండం అందజేయడం జరిగింది. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆళ్ల దేవకి మాట్లాడారు. ఆరోగ్య ఎమర్జెన్సీకి ప్రచారం కు తేడా లేకుండా పోయిందని ప్రజలకు వైద్య సహాయాన్ని అందించాల్సిన ఉద్యోగులతో “ఇది మంచి ప్రభుత్వం” అనే ప్రచార కార్యక్రమంలో భాగంగా స్థానికంగా ఉండే కూటమి నాయకులు సమయాన్నిబట్టి వారు వచ్చిన తర్వాత ఇంటింటికి ఈ ప్రభుత్వ 100 రోజులు కార్యక్రమాలను కరపత్రాలు పంపినీ, స్టిక్కర్లు అంటించి ప్రచారం చేయటానికి హెల్త్ సెక్రటరీ వినియోగించడం అన్యాయమ అన్నారు. ప్రభుత్వ ప్రచార కార్యక్రమానికి వెళ్తే రోజువారి ప్రజల వైద్య ఆరోగ్య సర్విస్ లకు ఆటంకం ఏర్పడుతుందని, ఈ సీజన్ లో జ్వరాల తీవ్రత విపరీతంగా పెరగడం వల్ల ప్రజల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఇటువంటి సమయంలో తమ సేవలు ప్రజలకు కీలకంగా ఉంటాయని వారు అన్నారు. ఈ నేపథ్యంలో సెలవు రోజైన ఆదివారం సైతం కరపత్రాలు స్టిక్కర్లు అంటించే కార్యక్రమాన్ని నిర్వహించాలని ఒత్తిడి చేయడం అన్యాయం అన్నారు. తమకు ఇప్పటికే వ్యాక్సినేషన్ , ఇతర రోజువారి పనులు నిర్వహణ తో పాటు ఎప్పటికప్పుడు యాప్స్ ద్వారా డాటాను పై అధికారులకు చరవేయటం, ఎమర్జెన్సీ కేసులు, సర్వేలు వీటన్నిటిని ఆరోగ్య శాఖ అప్పచెప్పిన పనులు తోనే సతమతమవుతున్నామన్నారు. పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ కి సంబంధించిన పనులు మాత్రమే చేయాలని వారు , ఆరోగ్యశాఖ సంబంధించిన పనులే చేయాలని వీరు హెల్త్ సెక్రటరీ పై తీవ్ర పని ఒత్తిడి పెడుతున్నారని తమకు వైద్యారోగ్య శాఖ, జిల్లా అధికార యంత్రాంగం, రాష్ట్ర ప్రభుత్వం తక్షణ కలుగజేసుకొని తమను వైద్య ఆరోగ్య శాఖలో విలీనం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులు రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోకపోతే అవసరమైతే రాష్ట్రవ్యాప్త ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆళ్ల దేవకి, సెక్రటరీ శివకుమారి పద్మ ట్రెజరర్ దేవుడమ్మ, టీ. విజయ రేవతి, రమాదేవి, లక్ష్మి లతోపాటు సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్ శంకరరావు, కోశాధికారి వీవీ శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంగా రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తాం

**పార్టీలకు అతీతంగా అర్హులైన వారందరికీ ఇల్లు, పింఛన్లను మంజూరు**

**ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ**

అనకాపల్లి, సెప్టెంబర్ 23 (మనం ప్రతినిధి): అనకాపల్లి మండలం దిబ్బపాలెం గ్రామంలో నాలుగో రోజు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం సోమవారం జరిగింది. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా



గోవింద సత్యనారాయణ, టీడీపి జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్య బాబు, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్, బీజేపీ జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డీ పరమేశ్వర రావు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే రామకృష్ణ మాట్లాడుతూ అనకాపల్లి నియోజకవర్గంలో ప్రతి ఇంటికి మంచి నీటి కుళాయిలు ఏర్పాటు చేస్తామని అన్నారు. రాష్ట్రం ఆర్థికంగా సంక్షోభంలో ఉన్నా పింఛను 4 వేలకు పెంచిన ఘనత కూటమి ప్రభుత్వందే నని అనకాపల్లి నియోజకవర్గంలో 20 కోట్లతో గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పిస్థామన్నారు. జల జీవన్ మిషన్ పథకం ద్వారా ఇంటింటికి మంచి నీటి కుళాయిలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి వెళ్లి కూటమి 100రోజుల పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలును ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు, మండల అధికారులు పాల్గొన్నారు.



# సఫాయిమిత్ర సురక్షా శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్

విశాఖపట్నం, సెప్టెంబర్ 23 మనం న్యూస్: విశాఖ నగరాన్ని పరిశుభ్ర నగరంగా నిత్యం తీర్చిదిద్దడంలో ముఖ్య భూమికను పోషిస్తున్న జీవీఎంసీ పారిశుధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణ, సంక్షేమమే ధ్యేయంగా సఫాయిమిత్ర సురక్షా శిబిరాలను నిర్వహించడం జరుగుతోందని విశాఖ దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు సి. హెచ్.వంశీకృష్ణ శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం జోన్ 4 లో గల కొబ్బరి తోట అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ లో స్వచ్ఛత హీ సేవా -2024 కార్యక్రమాలలో భాగంగా “సఫాయిమిత్ర సురక్షా శివిర్స్” పేరున నిర్వహిస్తున్న సఫాయిమిత్ర ఆరోగ్య శిబిరాన్ని జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ తో కలిసి ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ స్వచ్ఛభారత్ మిషన్ రూపొందించిన స్వచ్ఛత హీ సేవా 2024 కార్యక్రమాలను సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు విశాఖ నగరంలో జీవీఎంసీ నిర్వహిస్తోందని, అందులో భాగంగా పారిశుధ్య కార్మికులకు, సఫాయి కర్మచారీలకు ఆరోగ్య పరీక్షలు నిమిత్తమై సఫాయిమిత్ర సురక్షా శిబిరాలను నిర్వహించడం జరుగుతోందన్నారు. పారిశుద్ధ్య కార్మికులందరూ ఈ సురక్షా శిబిరాలలో ఆరోగ్య పరీక్షలు



చేసుకోవాలని, నిత్యం పారిశుద్ధ్య పనులలో నిమగ్నమై ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వహించకుండా ఎప్పటికప్పుడు ఆరోగ్యానికి ప్రాధాన్యత నివ్వాలని పారిశుద్ధ్య కార్మికులకు శాసనసభ్యులు సూచించారు. అనంతరం జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ విశాఖ నగరంలో నిరంతరం పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తూ నగరాన్ని అందంగా తీర్చించడంలో పారిశుద్ధ్య కార్మికులు ముఖ్య భూమిక పోషిస్తున్నారని వారి ఆరోగ్యం పట్ల అన్ని రకాల ఆరోగ్య పరీక్షలు జరిగేటట్లు చర్యలు చేపట్టామని, వారి సంరక్షణకు అనేక సంక్షేమ కార్యక్రమాలు కూడా జీవీఎంసీ చేపట్టిందని పారిశుద్ధ్య కార్మికులు, సఫాయి కర్మచారీలు విధుల నిర్వహణ మాత్రమే కాకుండా ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని పారిశుద్ధ్య కార్మికులకు కమీషనరు సూచించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, 4వ జోనల్ కమీషనరు మల్లయ్యనాయుడు, ఎ.ఎం.ఒ.హెచ్. క్రిష్ణం రాజు, ఎన్.యు.హెచ్.ఎం. కన్సల్టెంట్ శశిభూషణ్, సీతం రాజు సుధాకర్, శానిటరీ సూపర్ వైజర్ కిషోర్ కుమార్, యు.పి.హెచ్.సి డాక్టర్లు పి.వి.ఎస్.నాయుడు, బి.ప్రత్యూష, మాధురి చైతన్య, తదితర పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ ఆసుపత్రి పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు

**స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు**

అనకాపల్లి, సెప్టెంబర్ 23 (మనం ప్రతినిధి): భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన పక్ష ఉత్సవాల్లో భాగంగా సోమవారం అనకాపల్లి పట్టణంలోని స్థానిక ఎన్టీఆర్ హాస్పిటల్ లో హాస్పిటల్ సూపర్నెంట్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ ఆసుపత్రి పారిశుద్ధ్య కార్మికులకు, వృద్ధులకు మెడికల్ చెక్ అప్ చేసి మందులు పంపిణీ చేయండి జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి అనకాపల్లి జిల్లా అధ్యక్షులు ద్వారపరెడ్డి పరమేశ్వరరావు, అనకాపల్లి నియోజకవర్గ కన్వీనర్ బి. నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొణతాల రాజాబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండబాబు మాస్టారు, కన్వీనర్ బి భాస్కర్ సంతోష్ తదితరు బిజెపి తెలుగుదేశం జనసేన నాయకులు పాల్గొన్నారు.



# సమష్టి కృషితోనే ఆరోగ్య ఆంధ్రప్రదేశ్

**భీమిలి ఎమ్మెల్యే గంటా**

మధురవాడ సెప్టెంబర్ 24 మనం న్యూస్ : పరిసరాల పరిశుభ్రతతో ప్రజలను ఆరోగ్యంగా ఉంచుతున్న పారిశుద్ధ్య కార్మికులు నిజమైన హీరోలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. జీవీఎంసీ పారిశుద్ధ్య కార్మికుల కోసం మధురవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విజయవాడ వరదల్లో నీటిలో ఉంటూ ప్రజలు అంటురోగాల బారిన పడకుండా పనిచేసిన





జీవీఎంసీ పారిశుద్ధ్య సిబ్బంది సేవలను ప్రశంసించారు. పరిశుభ్రత అనేది జీవన సరళి కావాలని, ఆరోగ్యకరమైన సమాజం కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. విద్య, వైద్యం తమ ప్రభుత్వానికి రెండు కళ్లుగా అభివర్ణించారు. పారిశుద్ధ్య కార్మికులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేసి మందులు ఇచ్చారు. కార్యక్రమంలో ఆడిషనల్ కమిషనర్ సోమన్నారాయణ, జోన్ టూ జోనల్ కమిషనర్ సింహాచలం నాయుడు,జోన్ టూ హెల్త్ ఆఫీసర్ ఎన్. కిషోర్,కూటమి నాయకులు కోరాడ రాజబాబు, పిల్లా వెంకట్రావు,నాగోతి వెంకటరమణ,కానూరి అచ్యుతరావు, నమ్మి శ్రీను, నమ్మి రమణ, దాసరి శ్రీను, లోడగల జానకి రామ్ తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలి

**ఉక్కు ను సెయిల్ లో విలీనం చేయాలి**

**పూర్తి సామర్థ్యం తో ఉక్కు ఉత్పత్తి చేయాలి .**

విశాఖపట్నం, సెప్టెంబర్ 23 , మనం న్యూస్: కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను 4 కోడ్ లుగా మార్చి కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తున్న దని ఉక్కు అఖిల పక్ష కార్మిక సంఘాలు ఆరోపించాయి . ఉక్కు ప్రధాన పరిపాలన భవనం వద్ద సోమవారం కార్మిక సంఘాలు ధర్నా నిర్వహించారు. ధర్నా నుద్దేశించి కార్మిక సంఘాల నేతలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు వల్ల కార్మిక వర్గం తీవ్ర ఇబ్బందులకు గురవుతుందని అన్నారు .కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం తుంగలో తొక్కి ప్రభుత్వ రంగాన్ని నాశనం చేస్తున్నదని విమర్శించారు . విశాఖ ఉక్కు కర్మాగారం నష్టాలకు కారణం కేంద్ర ప్రభుత్వ విధానాలు అని అన్నారు. ఉక్కు కర్మాగారాన్ని తక్షణమే సెయిల్ లో విలీనం చేయాలని, అలాగే పూర్తి సామర్థ్యం తో ఉక్కు ను నడపాలని డిమాండ్ చేసారు. స్టీల్ ఏ. ఐ టి యూ సి అధ్యక్షులు కె.ఎస్.ఎన్ రావు అధ్యక్షతన జరిగిన ఈ ధర్నా లో కార్మిక సంఘాల నేతలు డి. ఆదినారాయణ , మ సే న్ రావు ,జె. రామ కృష్ణ ,కె. రాజ బాబు ,నరేష్ కుమార్ ,జి. ఆనంద్ ,డి. దేముడు , జె. అయోధ్య రామ్ ,వై టి దాస్ , యూ .రామ స్వామి , వర సాల శ్రీనివాస్ , దొమ్మటీ అప్పా రావు , మహాలక్ష్మి నాయుడు , నీరు కొండ రామ చంద్ర రావు, తదితరులు పాల్గొన్నారు.



# పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్‌నకు అధికారులు తప్పక హాజరు కావాలి

**అర్జీలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి**

**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో 498 విజ్ఞప్తులు**

**జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్**





అనకాపల్లి, సెప్టెంబర్ 23 మనం బ్యూరో: ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ "పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్" లో వచ్చిన అర్జీలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ జిల్లా అధికారులను ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని, నిర్ణీత కాలవ్యవధిలో నాణ్యమైన పరిష్కారం చూపాలని సూచించారు. "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ" కార్యక్రమం సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ వీడియో సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన అర్జీదారుల సమస్యలను సావధానంగా వింటూ, వారి అర్జీలను స్వీకరిస్తూ, సంబంధిత అధికారులకు ఎండార్స్ చేసి శాశ్వత పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమానికి విచ్చేసిన అర్జీదారుడు పూర్తి స్థాయిలో సంతృప్తి చెందేలా సత్వర, శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లాస్థాయి అధికారులు తప్పకుండా అర్జీదారులతో మాట్లాడి, సమస్య పూర్వాపరాలు తెలుసుకొని సరైన పరిష్కారం చూపాలని, అందువల్ల ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కు అర్జీలు పునరావృతం కాకుండా ఉంటాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పక హాజరు కావాలని ఆదేశిస్తూ ఈ సందర్భంగా హాజరుకాని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో 498 విజ్ఞప్తులు అందాయి. సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు ప్రజల నుంచి వివిధ సమస్యలపై మొత్తం 498 వినతులు అందాయి. వాటిలో రెవెన్యూ శాఖకు (సి సి ఎల్ ఏ) చెందినవి 290 ఉండగా, పోలీసు శాఖకు సంబంధించి 33, సర్వే సెటిల్మెంట్ అండ్ ల్యాండ్ రికార్డ్స్ సంబంధించి 29, పంచాయతీరాజ్ శాఖకు సంబంధించి 56 ఉన్నాయి. అలాగే ఇతర విభాగాలకు సంబంధించి 90 వినతులు వచ్చాయి. లిఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు, జాయింట్ కలెక్టర్ ఎమ్. జాహ్నవి, జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వై. శ్రీనివాసరావు, వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పొలం పిలుస్తోంది పోస్టర్లను ఆవిష్కరించిన గంటా శ్రీనివాసరావు

భీమునిపట్నం, సెప్టెంబర్ 23, మనం న్యూస్: ఈ ఖరీఫ్ సీజన్ కు సంబంధించిన గ్రామం వారి సందర్శన నియమావళిని శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు తమ క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ పొలం పిలుస్తోంది కార్యక్రమం లో వ్యవసాయశాఖ, పశు సంవర్ధఖ శాఖ, ఉద్యానవన శాఖ, సూక్ష్మనీటీ వినియోగం శాఖ, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ, ప్రకృతి వ్యవసాయం, పట్టు పరిశ్రమ శాఖ, మత్య శాఖ, ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆత్మ,వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్తలు, కృషివిజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, అధికారులు పాల్గొని మండలంలో ఉన్న అన్ని గ్రామాలను ఉదయం 8.30 గంటల నుండి 12.30 గంటల వరకు ఒక గ్రామం మధ్యాహ్నం 1గంట నుండి రెండవ గ్రామం సందర్శించి, రైతులకు వ్యవసాయ అనుబంధ రంగాలలో వచ్చిన ఆధునిక మేలైన సాంకేతిక పద్ధతులు, ప్రకృతి వ్యవసాయం గూర్చి తెలియజేసి, ఉత్పత్తిని పెంచి రైతులకు ఆదాయం పెరిగేందుకు తగు సలహాలు ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమం భీమిలి సహాయ వ్యవసాయ సంచాలకులు బి. విజయప్రసాద్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంనకు వ్యవసాయ డి.పి.డి. అల్లం మోహనరావు, డి డి వెటర్నరీ చంద్రశేఖర్, ఏ డి వెటర్నరీ సజ్జ శ్రీనివాసరావు, బి.వెంకట రమణ, మత్యశాఖ అధికారి లావణ్య, పట్టుపరిశ్రమ ఏ.డి. జీవన్, మార్కుఫెడ్ డి. ఏం.రమేష్, మండల వ్యవసాయ అధికారులు బి.శివకోమలి, సంధ్యా రత్నప్రభ తదితరులు పాల్గొన్నారు.

# పీఎం జన్మన్ ద్వారా కిరంబో గ్రామానికి తారు రోడ్డు మంజూరు చేయాలి!

**సిపిఎం ఆధ్వర్యంలో నిరసన**

ముంచంగిపుట్టు సెప్టెంబర్ 23 (మనం న్యూస్): మండలంలో మారుమూల వనుగుమ్మ పంచాయతీ కిరంబో గ్రామానికి పీఎం జన్మ నిధులతో తారు రోడ్డు మంజూరు చేయాలని సోమవారం సిపిఎం ఆధ్వర్యంలో గ్రామస్తులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, లక్ష్మీపురం సర్పంచ్ కొర్ర త్రినాథ్ మాట్లాడుతూ.. కిరంబో గ్రామంలో 41 కుటుంబాలు 200 పైబడి పివిటిజి కోదు కులస్తులు నివాసముంటున్నారని, గ్రామంలో గతంలో గ్రావెల్ రోడ్డు వేయడంతో భారీ వర్షాల కారణంగా అస్తవ్యస్తంగా తయారై వాహన రాకపోకలకు కష్టంగా మారిందని అన్నారు. ఈ విషయమై అనేకసార్లు విజ్ఞప్తులు చేసిన గత వైసిపి ప్రభుత్వం ఐదు సంవత్సరాలలో రోడ్డు కోసం పట్టింపు చేయలేదని అందుకే నేడు సిపిఎం ఆధ్వర్యంలో నిరసన నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పీఎం జన్మన్ నిధుల ద్వారా తారు రోడ్డు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. లేనియెడల ఐటీడీఏ ముందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కొర్ర శంకర్ రావు, భీమన్న, విక్రమ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





# ప్రజా జాతీయ కన్వెన్షన్ -2024 కి మేయర్, డిప్యూటీ మేయర్ లకు ఢిల్లీకి ఆహ్వానం

విశాఖపట్నం సెప్టెంబర్ 23 మనం న్యూస్: నగరాల ఆర్థిక ప్రగతి, ప్రజల జీవన విధానంపై ప్రజా జాతీయ అర్బన్ కన్వెన్షన్-2024 సదస్సుకు విశాఖ నగరం నుండి మేయర్ డిప్యూటీ మేయర్ లకు ఆహ్వానం అందిందని జీవీఎంసీ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ సోమవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

నగరాల్లో జీవన నాణ్యతను మెరుగుపరచడానికి మరియు వాటిని మరింత స్థిరంగా మార్చడానికి, నగరాల పాలన మరియు పనిని మెరుగుపరచడం లాంటి లక్ష్యాలకు సంబంధించి 2024 సెప్టెంబరు 26వ తేదీన డిల్లీలో జరుగబోయే ప్రజా నేషనల్ అర్బన్ కన్వెన్షన్ కార్యక్రమం లో పట్టణ మంత్రులు, పట్టణ కార్యదర్శులు, మేయర్లు, డిప్యూటీ మేయర్లు, మున్సిపల్ కమీషనర్లు, వంటి ఏజెన్సీలకు చెందిన ముఖ్య ప్రభుత్వ అధికారులు, ఎన్నికైన ప్రతినిధులు, పట్టణ నిపుణులు, ప్రముఖ లు, విద్యాసంస్థలు పాల్గొంటారని డిప్యూటీ మేయరు జియ్యాని శ్రీధర్ తెలిపారు.



# ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతుగా వెంకటేశ్వర స్వామికి పూజలు

నక్కపల్లి సెప్టెంబర్ 29 మనం న్యూస్:- ఉపమాక వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావంగా పూజలు నిర్వహించిన జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్, ఆయన మట్లాడుతూ తిరుపతి లడ్డూ తయారి విషయంలో కల్తీ నెయ్యి వాడి అపవిత్రత మూటగట్టిన గత వైసీపి ప్రభుత్వం, ఇది జరగడం చాలా బాధకరం అని

పవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు మద్దత్తుగా రాష్ట్రం అంతటా జనసేన నాయకులు సంఘీభావ కార్యక్రమాలు చేపట్టారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో

అనకాపల్లి జిల్లా కార్యదర్శి ఆకేటి గోవిందరావు, సంయుక్త కార్యదర్శి కురందాసు అప్పలరాజు, జిల్లా కార్యక్రమ సమన్వయ కమిటీ సభ్యులు పిక్కి స్వామి, ఉప్మాక పంచాయతీ జనసేన అధ్యక్షుడు పాము గణేష్, యలమంచిలి చంద్రరావు, జోగారావు, దవరసింగ్ రాజా, యరిపల్లి చిన్న, కందాల నాగరాజు, జగన్నాధరావు, సతీష్, అంజి, జగదీష్, కురమదాసు శ్రీను, సుంకర సాయి, నాగరాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

